RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

పాక్‌పై ఆపరేషన్ సింధూర్ ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్



2లో

ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి

ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :238 | గురువారం 08 మే 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in




# ‘రక్త సిందూరం’

## లంకాదహనంలాగా సైన్యం దాడులు

- పాక్ ఉగ్ర తండాలపై విరుచుకుపడ్డ భారత్
- 100మందికి పైగా ఉగ్రవాదులు హతం
- ‘పహల్గాం’కు బదులు తీర్చుకున్న భారత్
- ‘ఆపరేషన్ సిందూర్’తో గర్జించిన సైన్యం
- ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ సంయుక్త ఆపరేషన్
- విరుచుకుపడ్డ క్షిపణులు, బాంబులు, డ్రోన్లు
- జైషే, లష్కరే ప్రధాన స్థావరాలు ధ్వంసం
- పదుల కొద్దీ ఉగ్ర శిక్షణ కేంద్రాలు కూడా
- బాధితులకు న్యాయం జరిగింది: సైన్యం
- మనందరికీ ఎంతో గర్వకారణం: మోదీ



### 25 నిమిషాలు.. 9 లక్ష్యాలు

ఆపరేషన్ సిందూర్‌తో మసూద్ ఆజార్‌కు దెబ్బ

దాడిలో కుటుంబ సభ్యులు సహా పదిమంది మృతి

**“కాసేపటి క్రితం ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. పాక్, పీఓకేల్లో నుంచి భారత్‌పై ఉగ్ర దాడులకు వ్యూహరచన చేసిన ఉగ్రవాద మౌలిక వ్యవస్థలపై దాడులు చేశాం. ఉద్రిక్తతలకు తావులేని రీతిలో, పూర్తి కచ్చితత్వంతో కేవలం ఉగ్ర శిబిరాలను మాత్రమే ధ్వంసం చేశాం. పాక్ సైన్యాన్ని, సైనిక వ్యవస్థలను, పౌరులను ఏ మాత్రమూ లక్ష్యం చేసుకోలేదు. లక్ష్యాల ఎంపిక, దాడిలో ఆ మేరకు పూర్తి సంయమనం పాటించాం”**






**న్యూఢిల్లీ,మనసాక్షి:** పహల్గాం ఉగ్ర దాడికి పక్షం రోజుల్లోనే భారత్ బదులు తీర్చుకుంది. అమాయక పర్యాటకులను పాశవికంగా పొట్టన పెట్టుకున్న ఉగ్ర ముష్కరులకు జన్మలో మర్చిపోలేని గుణపాఠం నేర్పింది. వారిని ప్రపంచం అంచుల దాకా వేటాడైనా కలలో కూడా ఊహించనంత కఠినంగా శిక్షిస్తామన్న ప్రధాని ప్రతిజ్ఞను సైన్యం దిగ్విజయంగా నెరవేర్చింది. ప్రతీకార దాడుల విషయంలో పూర్తి స్వేచ్ఛనిస్తూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటాక మెరుపు దాడులు చేసింది. అంతర్జాతీయ ఉగ్రవాదులు మౌలానా మసూద్ అజర్ సారథ్యంలోని జైషే మహ్మద్, హాఫీజ్ సయీద్ నేతృత్వంలోని లష్కరే తొయిబాతో పాటు హిజ్బుల్ ముజాహిదీన్ తదితర ఉగ్ర తండాల వెన్ను విరిచింది. వాటి ప్రధాన స్థావరాలతో పాటు శిక్షణ శిబిరాలను కూడా నేలమట్టం చేసేసింది. ‘ఆపరేషన్ సిందూర్’ పేరిట 25 నిమిషాల దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. త్రివిధ దళాలు పూర్తి సమన్వయంతో, అత్యంత కచ్చితత్వంతో ఆపరేషన్ నిర్వహించాయి. ఎయిర్ టు ఎయిర్ మిసైల్స్‌తో వైమానిక దళం, సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులతో ఆర్మీ ద్విముఖ వ్యూహంతో ఏక కాలంలో దాడులకు దిగాయి. అత్యాధునిక స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హేమర్ ప్రెసిషన్ బాంబులు, గైడెడ్ బాంబ్ కిట్లు, ఆత్మాహుతి డ్రోన్లతో 9 ఉగ్రవాద శిబిరాలను నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేశాయి. వీటిలో ఐదు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉండగా నాలుగు స్వయానా పాక్ గడ్డ మీదే ఉండటం విశేషం! బాలాకోట్ దాడుల మాదిరిగా పాక్ గగనతలంలోకి వెళ్లకుండా మన ఎయిర్‌ఫోర్స్ అమ్ములపొదిలోని అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాలు సరిహద్దులకు ఇవతలి నుంచే అరగంట లోపే పని ముగించేశాయి. అర్ధరాత్రి 1:05కు మొదలైన దాడులు 1:30కు ముగిశాయి. ఆ వెంటనే 1:44 గంటలకు రక్షణ శాఖ ప్రకటన విడుదల చేసింది. “కాసేపటి క్రితం ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. పాక్, పీఓకేల్లో నుంచి భారత్‌పై ఉగ్ర దాడులకు వ్యూహరచన చేసిన

మిగతా 2లో

భారత్‌తో ఉద్రిక్తతలుతగ్గాలన్నదే మా లక్ష్యం

## రెచ్చగొడితే ధీటుగా బదులిస్తాం



**ఇస్లామాబాద్:,మనసాక్షి:** భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తలను తగ్గించేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి నుంచి బయటపడాలని భారత్ ఆశిస్తే, ఆ దిశగా చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో పాటు పీవోకే లోని ఉగ్ర స్థావరాలను భారత్ నేలమట్టం చేసిన తర్వాత ఖవాజా స్పందించారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాకిస్థాన్ విద్వేషాన్ని ఉసిగొల్పదని, కానీ ఒకవేళ రెచ్చగొడితే మాత్రం బదులిస్తామని ఆయన అన్నారు. భారత్‌పై ఎటువంటి చర్యలు తీసుకోబమని గత రెండు వారాల నుంచి స్పష్టం చేస్తున్నామని , ఒకవేళ తమపై దాడి జరిగితే మాత్రం, ప్రతిస్పందిస్తామని ఆయన అన్నారు. ఒకవేళ ఇండియా వెనుకడుగు వేయాలని భావిస్తే, ప్రస్తుత పరిస్థితిని శాంతింప చేసేందుకు పూర్తిగా ప్రయత్నిస్తామన్నారు. రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు నిర్వహించే అంశం గురించి ఆయన స్పందించలేదు.




హైదరాబాద్‌లో

## విజయవంతంగా మాక్ డ్రిల్

సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల **అప్రమత్తం**

**జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ‘ఆపరేషన్ సిందూర్’ పేరిట భారత్.. పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు దిగింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పోలీసు, ఫైర్, విద్యుత్తు, ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది మాక్‌డ్రిల్స్‌లో పాల్గొన్నాయి.**

**హైదరాబాద్:,మనసాక్షి:** పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్‌డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు– ఈ కార్యక్రమం కొనసాగింది.


# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసతయ ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు.



2లో



2లో

# కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు..

## 26 మంది మావోయిస్టులు మృతి

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.




2లో

# కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్

పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి

పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి

కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్

## పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

అమరావతి: మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీజినల్ కో–ఆర్డినేటర్లకు పార్లమెంటు–నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారని.. రీజినల్ కో–ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు–పరిశీలకులు పనిచేస్తారన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు–లో ఉండేలా చూసుకోవాలని వైఎస్ జగన్ ఆదేశించారు. ఈరోజు వైసీపీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో వైఎస్ జగన్ భేటీ– అయ్యారు. మీరంతా సమర్థులని భావించి మీకు ఈబాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ నిర్మాణంపై మీరు దృష్టిపెట్టాలి. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి. రీజినల్ కో–ఆర్డినేటర్లకు పార్లమెంటు– నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు. రీజినల్ కో–ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు– పరిశీలకులు పనిచేస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు–లో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంత మందిని ఎమ్మెల్యేలుగా గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీమీ పనితీరు ఆధారంగా మీకు మంచి మంచి పదవులు వస్తాయి. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం, బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. బూత్ కమిటీ–లు పూర్తయ్యేసరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు' అని వైఎస్ జగన్ చెప్పారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, కనీస మద్దతు ధర అందడం లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేది. ప్రైవేటు– కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం.. రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ధాన్యానికి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్‌పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ మగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమం తప్పకుండా ఐదేళ్ల పాటు– మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.

## పాక్‌పై ఆపరేషన్ సింధూర్

### ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు. దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్–ఎ–మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు– మురిడ్కేలోని లష్కరే–ఎ–తోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్స్ తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు– సమాచారం.

## ఆపరేషన్ సింధూర్ పై లోకేశ్ హర్షం

అమరావతి: పాక్‌లో ఉగ్రవాదుల భరతం పట్టేలా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్ పేరు మోదీ అని పేర్కొంటూ ఓ ప్రత్యేక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని పాయింట్లు–, పాక్ ఉగ్రవాద స్థావరాలపై సైన్యం జరిపిన దాడుల దృశ్యాలు, ప్రధాని మోదీ ప్రసంగంలోని కొన్ని మాటలతో కలిపి 54 సెకన్ల నిడివి కలిగిన వీడియోను ఆయన పంచుకున్నారు. అంతకుముందు ఈ అంశంపై ట్వీట్ చేసిన లోకేశ్

'భారతదేశ సార్వభౌమత్వాన్ని పరీక్షించేందుకు ధైర్యం చేసేవారికి ఇదో గట్టి సందేశం. ప్రధాని నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వంలో భారత్ అచంచలమైన దృఢ సంకల్పంతో కచ్చితంగా ప్రతిదాడి చేస్తుంది. ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు. ఆయన ధైర్యం, దేశ భద్రత పట్ల అంకితభావం.. పాక్‌ను భయభ్రాంతులకు గురిచేశాయి. భారతీయులందరూ గర్వపడేలా చేశాయి. భారత్ ఐక్యంగా ఉంది. ఈ భూమిపై ఏ శక్తీ మన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఓ వైపు పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరిట నిర్వహించిన దాడులు మన మార్కెట్లపై పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. భారత్ కేవలం ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో పాక్ ఈ సమస్యను మరింత జఠిలం చేయక పోవచ్చన్న అంచనాలు ఇందుకు తోడయ్యాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, డాలర్ బలహీనడడం అమెరికా, చైనాలో వృద్ధి నెమ్మదించడం, క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం వంటివి మన మార్కెట్లకు పాజిటివ్ అంశాలుగా మారాయి. ఈ కారణంగానే భారత్– పాక్ ఉద్రిక్తతలు పెద్దగా ప్రభావం చూపలేదు. ఆరంభంలో ఓ నష్టాలు చవిచూసినప్పటికీ.. తర్వాత స్వల్ప శ్రేణిలో కదలాడిన చివరికి లాభాల్లో ముగిశాయి.

పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులకు పాల్పడిందన్న వార్తల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 79,948.80 పాయింట్ల వద్దనష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,844.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 105.71 పాయింట్ల నష్టంతో 80,746.78 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 34 పాయింట్ల లాభంతో 24,414.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 41 పైసలు క్షీణించి 84.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఐటీ–సీ, రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 3,383 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# ఆపరేషన్ సిందూర్..బలగాలకు పవన్ సెల్యూట్

హైదరాబాద్: పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యలను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిందని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయోన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన



పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కల్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి

చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

హైదరాబాద్:'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు.

ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ,



పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు– ఆస్పత్రుల్లో బెడ్ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి

రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు– సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు– భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ– సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం




న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు– తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు– అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷–ళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. –టె–ర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా..


అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

# ఉగ్ర తండాలపై 'రక్త సిందూరం'

ఉగ్రవాద మౌలిక వ్యవస్థలపై దాడులు చేశాం. ఉద్రిక్తతలకు తావులేని రీతిలో, పూర్తి కచ్చితత్వంతో కేవలం ఉగ్ర శిబిరాలను మాత్రమే ధ్వంసం చేశాం. పాక్ సైన్యాన్ని, సైనిక వ్యవస్థలను, పౌరులను ఏ మాత్రమూ లక్ష్యం చేసుకోలేదు. లక్ష్యాల ఎంపిక, దాడిలో ఆ మేరకు పూర్తి సంయమనం పాటించాం" అని వెల్లడించింది. "ఈ రోజు మనం చరిత్ర సృష్టించాం. భారత్ మాతా కీ జై" అంటూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "పహల్గాం బాధితులకు న్యాయం జరిగింది. జైహింద్" అని సైన్యం పేర్కొంది. దాడుల వీడియోను ఎక్స్‌లో ఉంచింది. మృతుల్లో జైషే చీఫ్ అజర్ కుటుంబానికి చెందిన 10 మంది ఉన్నారు. దీన్ని అజర్ కూడా ధ్రువీకరించాడు. జైషే ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడుల్లో వారితో పాటు తన నలుగురు సన్నిహిత సహచరులు కూడా మరణించినట్టు చెప్పుకొచ్చాడు. పాక్ ప్రేరేపిత ఉగ్ర తండాల పీచమణచేలా అద్భుతంగా సాగిన సైనిక చర్య భారతీయులందరికీ గర్వకారణమంటూ ప్రధాని మోదీ ప్రస్తుతించారు.

భారత దాడుల్లో 26 మందే మరణించారని, 46 మందికి పైగా గాయపడ్డారని పాక్ చెప్పుకుంది. సరైన సమయంలో ప్రతీకారం తీర్చుకుంటామంటూ తొలుత ప్రగల్భాలకు దిగినా కాసేపటికే దిగొచ్చింది. గట్టి ప్రతి చర్యలు తప్పవంటూ బీరాలు పలికిన రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, 'ఇప్పటికైనా ఉద్రిక్తతలు పెరగకుండా భారత్ చూస్తే మేమూ సహకరిస్తాం' అంటూ సాయంత్రానికల్లా మాట మార్చారు. ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో బైసారన్ మైదానంలో 26 మంది పర్యాటకులను లష్కరే ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపడం తెలిసిందే.

సైన్యం ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేసిన తీరును రక్షణ నిపుణులు ఎంతగానో కొనియాడుతున్నారు. ఉగ్ర శిబిరాల పరిసరాల్లోని నివాసాలు తదితరాలకు ఏమాత్రమూ నష్టం జరగకుండా, కేవలం లక్ష్యాలను మాత్రమే నేలమట్టం చేస్తూ అత్యంత కచ్చితత్వంతో




దాడులు జరపడం అద్భుతమని చెబుతున్నారు. "పాక్ సైనిక స్థావరాలు, కీలక మౌలిక వ్యవస్థల వంటివాటి జోలికే వెళ్లకుండా సంయమనం పాటించడం నిస్సందేహంగా అద్భుతమైన దౌత్య ఎత్తుగడే. తద్వారా ప్రతీకార దాడులకు దిగేందుకు పాక్‌కు ఎలాంటి సాకూ లేకుండా పోయింది.

పైగా 9 ఉగ్ర శిబిరాల్లో 4 స్వయానా పాక్ భూభాగంలోనే ఉండటంతో ఆ తండాలను దాయాది ఇప్పటికీ పెంచి పోషిస్తోందని నిర్ద్వంద్వంగా నిరూపణ అయింది. దాంతో పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారింది. అంతర్జాతీయ సమాజం ముందు మరోసారి ధూర్త దేశంగా మిగిలింది" అని వారు వివరించారు. దాడులు చేసిన ప్రాంతాల్లో కొన్ని సరిహద్దుల నుంచి ఏకంగా 100 కి.మీ. లోపల ఉండటం విశేషం. తద్వారా పాక్‌లో ఏ లక్ష్యాన్నైనా, ఎప్పుడైనా అత్యంత కచ్చితత్వంతో ఛేదించే సత్తా తనకుందని భారత్‌కు మరోసారి నిరూపించింది.

25 నిమిషాలు.. 9 లక్ష్యాలు

దాడుల విషయంలో సైన్యం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించింది. పక్కాగా వ్యవహరించి అత్యంత విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించింది. నిఘా వర్గాలు పక్షం రోజుల పాటు నిరంతరాయంగా శ్రమించి లష్కరే, జైషే తదితర ఉగ్రవాద సంస్థ శిబిరాలతో పాటు ప్రధాన కార్యాలయాల ఆనుపానులను పక్కాగా సేకరించాయి. వాటి ఆధారంగా ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగాయి. సరిహద్దులకు ఆవల క్షిపణి నిరోధక వ్యవస్థలు తదితరాలతో కాచుకుని కూచున్న శత్రు సైన్యం అంచనాలకు అందకుండా వ్యవహరించాయి. సరిహద్దులు దాటకుండానే ఆపరేషన్ నిర్వహించాయి. మురిద్కే, బహావల్‌పూర్‌ల్లోని లష్కరే, జైషే ప్రధాన స్థావరాల్లో ఒక్కోచోట కనీసం 30 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

## ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి

హైదరాబాద్,పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. ఈ ఆపరేషన్ సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సానుకూలంగా స్పందించారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు. జై హింద్.. ఆపరేషన్ సిందూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.

## కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్

న్యూఢిల్లీ: కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు–రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు–రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్సీ సూచించిందని చెప్పారు. అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు– వెల్లడించారు.

# టెర్రరిస్టులను ఏరివేయడానికి పెట్టిన పేరు ఆపరేషన్ సింధుర్

**నారాయణపేట టౌన్,మే 07 మన సాక్షి:**




టెర్రరిస్టులను ఏరివేయడానికి పెట్టిన పేరు ఆపరేషన్ సింధుర్ అని రాష్ట్ర బిజెపి సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీజేపీ రాష్ట్ర నేత నాగురావు నామాజి బుధవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు మోడీ సారథ్యంలో ఆపరేషన్ సింధూర్ ఎలిమినేషన్ ఆఫ్ టెర్రరిస్ట్ విజయం సాధించింది అని దానికి హర్షం వ్యక్తం చేశారు. అడబిడ్డల సింధూరం ను తుడిచిపెట్టిన టెర్రరిస్టులను ఏరివేయడానికి పెట్టిన పేరు ఆపరేషన్ సింధుర్ అని అన్నారు.

గతంలో భారత్ లో జరిగిన దాడులకు ప్లాన్ చేసిన స్థావరాలను టార్గెట్ చేసి ధ్వంసం చేయడం ఆనందించ దగ్గ విషయం ఉన్నారు. కేవలం టెర్రరిస్ట్ స్థావరాలను లక్ష్యంగా దాడులు సామాన్య ప్రజలకు నష్టం వాటిల్లకుండా దాడులు చేయడం మన త్రివిధ దళాల బలం తెలియజేస్తుంది అన్నారు. మోడీ ప్రధానిగా ఉన్నారు కాబట్టే పాకిస్థాన్ దేశంలో ఉన్న తీవ్రవాద స్థావరాలపై టార్గెట్ చేసి దాడి చేయడం సాధ్యమైందన్నారు. ఏప్రిల్ 22 న పహల్గాం ఉగ్ర దాడి లో స్వంత వారిని కొల్పోయారో వారికి ఓదార్పునిచ్చేది ఈ దాడి అన్నారు. మన దేశం ప్రపంచం శాంతిని కోరుతుంది మేము ఎవరిపై దాడి చేయం మాపై దాడులు చేస్తే చూస్తూ ఉరుకొం అని ప్రధాని మోడీ నిరూపించారన్నారు. కేంద్రం స్థానికంగా ఉన్న నక్సలిజం ను నాశనం చేస్తుంది కానీ పాకిస్థాన్ మాత్రం టెర్రరిస్టులను తయారు చేస్తుందని, టెర్రరిస్టుల మూకలపై దాడులు నిర్వహించి 80 కి పైగా టెర్రరిస్టుల ను చంపిన కేంద్రానికి నరేంద్రమోదీ కి ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, దళిత మూర్చ నాయకుడు కృష్ణ, పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి



**శేరిలింగంపల్లి,మే 07,మన సాక్షి:**

చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ శ్రీ సీతారామంజనేయ దేవాలయంలో ఆర్యవైశ్య మహాసభ,ఐవిఎఫ్, ఐక్య వేదిక, ఆర్య వైశ్య సంఘం చందానగర్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన కళశ యాత్ర కుంకుమ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ఆర్య వైశ్య సంఘం సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు పబ్బ మల్లేష్,పసుమర్తి శ్రీనివాస్,దారా లక్ష్మణ్ కే ఎస్ సంపత్ కుమార్ జయకృష్ణ,నటరాజ్ గుప్తా, బడంపేట్ వెంకటేష్ , వనమా శ్రీనివాస్ గుప్త ,పబ్బ శ్రీనివాస్ గుప్త, ఐత భాస్కర్,చిన్నం సత్య నారాయణ గుప్త,కోటేశ్వర రావు, పృధ్వీ.కే వి జయకిశోర్, నటరాజు గుప్త,లక్ష్మి అన్నపూర్ణ,గాయత్రీ, లలిత సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా సందీప్

**రాజేంద్రనగర్ మే 07, మన సాక్షి :**



రాజేంద్రనగర్ డివిజన్ నూతన బీజేపీ అధ్యక్షుడిగా పసుపుల సందీప్ ముదిరాజ్ నియమిస్తూ రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షుడు మాట్లాడుతూ.... తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, బొక్కా బాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి కొమురయ్య, కె హరి కిషన్ జి ,సోల్కర్ రెడ్డి లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డివిజన్లో బిజెపి పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు. గతములో రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన అనుభవం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యం చేస్తూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

## శ్రీరామన్న కళ్యాణ కిట్టు పంపిణీ



**వేములపల్లి,మే 07, మన సాక్షి:**

మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన ముక్క నాగయ్య (లేటు)–లక్ష్మీ కుమార్తె పూజిత వివాహానికి బుధవారం శ్రీరామన్న కళ్యాణ కానుకను మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలోని వివాహం చేసుకుంటున్న ప్రతి మహిళ యువతకి శ్రీరామన్న కళ్యాణ కానుకను అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు నా వంతుగా సేవ చేయాలనే తపనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ ముక్క ఇందిరా,బిఆర్ఎస్ నాయకులు శీలం జగన్,అశోక్, శివారెడ్డి, నాగరాజు, శీలం వెంకన్న, గౌతమ్ రెడ్డి,చింటూ, నాగరాజు, ముక్క సైదులు,అశోక్ తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ కమీషనర్ శ్రీశాంతిని కలిసిన కార్పొరేటర్

**శేరిలింగంపల్లి,మే 07,మన సాక్షి:**



శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమీషనర్ గా నియమితులైన శుభ సందర్భంగా ప్రశాంతిని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై డిప్యూటీ కమిషనర్ తో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని అని కోరారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని,రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు.

## చెక్ పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండాలి

### డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట టౌన్,మే 07,మన సాక్షి:**



రబీ సీజన్లో నారాయణపేట జిల్లా లోకి పోరుగు రాష్ట్రం కర్ణాటక నుండి అక్రమంగా వరి ధాన్యం రాకుండా ఉండేందుకు నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం ఆరు చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య తెలిపారు. చెక్పోస్ట్ దగ్గర పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు. బుధవారం సాయంత్రం జలాల్పూర్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాలు తనిఖీ చేయు విధానాన్ని మరియు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చెక్ పోస్ట్ ల దగ్గర విధులు నిర్వర్తించే పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా చూడాలని ప్రతి వాహనానీ తనిఖీ చేస్తూ వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వరి ధాన్యం వాహనాలు వస్తే రెవెన్యూ అధికారులకు అప్పగించాలని లేదా వాహనాలను తిప్పి పంపివేయాలని సూచించారు. చెక్పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండి వచ్చి పోయే వాహనాలను జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలను తనిఖీ నిర్వహించాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉంటూ వేసవికాలంలో ఎండలు బాగా ఉన్నందున ఎండల నుండి జాగ్రత్తలు తీసుకోవాలని తరచుగా నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని అక్కడ ఉన్న సిబ్బందికి సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని లోకల్ పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**భీంగల్,మే 07,మన సాక్షి:**



భీంగల్ మండలం పరిదిలో బడాభీంగల్, మెండోర, పురానిపేట్ గ్రామాలలో భీంగల్ పట్టణములో గంజాయి, డ్రగ్స్ సేవించడం కల్తీ కల్లు త్రాగటం వలన వచ్చే దుష్పరిణామాలు ఆనారోగ్య సమస్యల పై అవగాహన సదస్సు భీంగల్ పోలీసు వారి అద్వర్యములో నిర్వహించడం జరిగింది. ఇట్టి సదస్సులో తెలంగాణ రాష్ట్ర యాంటీ నారోటిక్ బ్యూరో సంబంధించిన సి.ఐ. హేమ రాణి, భీంగల్ ఎస్ఐ మహేశ్,నిజామాబాద్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ దీప్ సింగ్, భీంగల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు అజయ్ పవార్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ మహేశ్ పాల్గొన్నారు. ఎవరైనా ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ సేవించడం కల్తీ కల్లు అమ్మిన మరియు కొన్న గాని 1908 నెంబర్ కి కాల్ చేయవలసిందిగా చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర యాంటీ నారోటిక్ బ్యూరో సంబంధించిన సి.ఐ. హేమ రాణి, మాట్లాడుతూ కల్తీకల్లు, మాదక ద్రవ్యాలను వినియోగిస్తూ యువత నిర్వీర్యం అవుతుందని అన్నారు. తక్కువ డబ్బులతో ఎక్కువ కిక్కు వస్తుందని ఆశతో వీటిని వినియోగిస్తున్నారని, దీంతో చిన్న వయసులోనే అనారోగ్యాలకు గురై, కుటుంబాల గురించి యోచించే విచక్షణ కోల్పోవడంతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని అన్నారు. పలు ప్రాంతాల్లో అందిన సమాచారం, సర్వేల మేరకు కల్తీకల్లు తోపాటు గంజాయి వినియోగానికి యువత బలవుతుందని గుర్తించి, తెలంగాణ యాంటీ నారోటిక్ బ్యూరో వారిచే ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.. భీంగల్ ఎస్ ఐ మహేష్ ప్రజలు అనారోగ్యానికి గురైతే సదరు కుటుంబీకులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని మహేష్ అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర యాంటీ నారోటిక్ బ్యూరో సంబంధించిన సి.ఐ. హేమ రాణి, భీంగల్ ఎస్ఐ మహేశ్, నిజామాబాద్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ దీప్ సింగ్, భీంగల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు అజయ్ పవార్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ మహేశ్, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## తడిసి ముద్దయిన వరి ధాన్యం

**మందమర్రి రూరల్,మే 07మన సాక్షి:**



మందమర్రి మండలంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి పోన్నారం సారంగపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోవడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజుల నుండి రోజు లారీలు ధాన్యం తీసుకు వెళుతున్నప్పటికీ కేంద్రంలోని ధాన్యం ఎక్కువగా ఉండడంతో ఒకేసారి తీసుకుపోలేని పరిస్థితి నెలకొంది లారీల యాజమా మానులు కూడా బస్తకు రెండు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తడిసిన వడ్లను సైతం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లారీల కొరత లేకుండా చూడాలని త్వరగా కొనుగోలు కేంద్రాల్లోని నిల్వ ఉన్న వడ్లను వెంటనే తీసుకువెళ్లాలని కోరారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి



**శేరిలింగంపల్లి,మే 07,మన సాక్షి:**

చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ శ్రీ సీతారామంజనేయ దేవాలయంలో ఆర్యవైశ్య మహాసభ,ఐవిఎఫ్, ఐక్య వేదిక, ఆర్య వైశ్య సంఘం చందానగర్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన కళశ యాత్ర కుంకుమ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ఆర్య వైశ్య సంఘం సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు పబ్బ మల్లేష్,పసుమర్తి శ్రీనివాస్,దారా లక్ష్మణ్ కే ఎస్ సంపత్ కుమార్ జయకృష్ణ,నటరాజ్ గుప్తా, బడంపేట్ వెంకటేష్ , వనమా శ్రీనివాస్ గుప్త ,పబ్బ శ్రీనివాస్ గుప్త, ఐత భాస్కర్,చిన్నం సత్య నారాయణ గుప్త,కోటేశ్వర రావు, పృధ్వీ.కే వి జయకిశోర్, నటరాజు గుప్త,లక్ష్మి అన్నపూర్ణ,గాయత్రీ, లలిత సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతం

**ధర్మారం, మే, 07: మన సాక్షి,**



వాసవి క్లబ్ ధర్మారం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా ధర్మారం వైశ్య భవన్ లో జయంతి కార్యక్రమం సామూహిక సత్యనారాయణ వ్రతము అంగరంగ వైభవంగా జరిపించినారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం సత్యనారాయణ , అన్నదానము,పూజ సామాగ్రి దాత జైన రాజమౌళి,శిరదాత.. బీరెల్లి రాజకుమార్,ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మల్యాల శ్రీనివాస్ సెక్రెటరీ గడ్డం శ్రీనివాస్ ట్రెజరర్ గుంత సతీష్ వాసవి క్లబ్ జాయింట్ సెక్రటరీ కొల్లూరి కిషోర్ డైరెక్టర్ ఎలగందుల అశోక్,వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు తాటిపల్లి వంశీ . బీరెల్లి రామ్మోహన్ చేన్న భూమయ్య . అరవ పెల్లి రవీందర్. సిరిపురం హనుమాన్లు,సిరిపురం సత్యం,పడకంటి నరసయ్య,పందరి సెట్ .డైరెక్టర్ పాత రాజేశం. మాదురీ ఆంజనేయులు పైడ సాగర్ .పైడా శ్రీనివాస్,చీకటి మల్ల సంతోష్ ఈగం ప్రసాద్ రాయించు రమేష్ కొమరవెల్లి నాగరాజ్ అవ్వ మహేష్ ఓజ్జల వెంకన్న ఆర్యవైశ్య మహిళా మణులు ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో ఘనంగా వాసవి జయంతి వేడుకలు



**నాచారం,మే 07,మన సాక్షి:**



ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా సేవా కార్యక్రమాలను చేయడంలోనూ ఐకమత్యంగా ఉండటం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆర్యవైశ్యుల కులదైవం అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు ఆర్యవైశ్య సంఘం బట్టలను పంపిణీ చేసింది. ఎమ్మెల్యే బండారీ లక్ష్మారెడ్డి కార్మికులకు బట్టలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటున్న ఆర్యవైశ్యులు సేవాతత్పరులన్నారు. అంతకుముందు పూజారులుచే మంత్రోచ్చారణల నడుమ గణపతి పూజ మహిళలు వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు,కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు శింగిరికొండ నరసింహ, అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ, జనరల్ సెక్రటరీగా బొగ్గారపు రమేష్, కోశాధికారి ఏగిన భాస్కర్, జాయింట్ సెక్రటరీ మహేశ్వర మూర్తి, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిషాల లింగం, ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, ముఖ్య సలహాదారులు సకినాల రమేష్ బాలకృష్ణ, బచ్చు మోహన్,గంప చంద్ర శేఖర్, సంగమేశ్, శ్రవణ్ కుమార్, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు

### సబ్ కలెక్టర్ ఆదేశం

**మిర్యాలగూడ, మే 06, మన సాక్షి :**



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వేగవంతంగా దిగుమతి చేసుకోవాలని మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. బుధవారం మిర్యాలగూడలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి అయిందని, మరో లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యం ఎగుమతి కావాల్సి ఉందన్నారు. రైస్ మిల్లర్లు వేగవంతంగా దాన్యం చేసుకోవాలని, అదేవిధంగా రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్స్ ను ఆదేశించారు. సమావేశంలో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డి సి ఎస్ వెంకటేష్, సంతోష్ కిరణ్ తదితరులు హాజరయ్యారు.

# ప్రాజెక్ట్ ప్రతిపాదన రూపొందించాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్,మే 07,మన సాక్షి:**



జిల్లాలోని ఆస్పిరేషనల్ బ్లాక్స్ (నర్వ మండలం) కార్యాచరణ ప్రణాళిక/ప్రాజెక్ట్ ప్రతిపాదనను రూపొందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో నర్వ మండలం ఆస్పిరేషన్ బ్లాక్ డీ పీ ఆర్ (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్)పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్వ బ్లాక్‌లో ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, ప్రాథమిక మౌలిక సదుపాయాలు మరియు సామాజిక అభివృద్ధి రంగాలలో కీలకమైన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ సూచికల ప్రకారం వంద శాతం సంతృప్తిని సాధించడం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఈ కీలకమైన రంగాల సమగ్ర కవరేజ్ మరియు మెరుగుదలను నిర్ధారించడం లక్ష్యంగా కేంద్రీకృత ప్రయత్నం చేయాలన్నారు.

ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద, నీతి ఆయోగ్ కేపీఐలపై బ్లాక్‌ల పురోగతిని పర్యవేక్షిస్తుందని, అలాగే ఛాలెంజ్ పద్ధతి ద్వారా ర్యాంకులు పొందిన బ్లాక్‌లకు పనితీరు ఆధారిత అవార్డులను అందిస్తుందన్నారు. గత నెల ఏప్రిల్ నెలలో నీతి ఆయోగ్ కేపీఐ పనితీరు ఆధారంగా సెప్టెంబర్- డిసెంబర్, 2024 క్వార్టర్ డెల్టా ర్యాంకింగ్‌ను విడుదల చేసిందని, సెప్టెంబర్-డిసెంబర్, 2024 క్వార్టర్ డెల్టా ర్యాంకింగ్‌లో నర్వ బ్లాక్ జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్‌ను పొందడం మన మంచి పనితీరుకు నిదర్శనం అన్నారు. డెల్టా ర్యాంకింగ్ ఆధారంగా నీతి ఆయోగ్ అభివృద్ధి పనుల కోసం నర్వ బ్లాక్‌కు రూ. 1.5 కోట్లు మంజూరు చేసిందన్నారు. పథకం మార్గదర్శకాల ప్రకారం, జిల్లాకు కేటాయించిన నిధుల కోసం రాష్ట్ర నోడల్ అధికారితో సంప్రదించి కార్యాచరణ ప్రణాళిక/ప్రాజెక్ట్ ప్రతిపాదనను రూపొందించాలని ఆమె పునరుద్ఘాటించారు.

ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కోసం ఏర్పాటు చేయబడిన కార్యదర్శుల సాధికార కమిటీ తుది ఆమోదం కోసం దానిని నీతి ఆయోగ్‌కు పంపాల్సి ఉంటుందని, ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, ప్రాథమిక మౌలిక సదుపాయాలు మరియు సామాజిక అభివృద్ధి అనే ఐదు రంగాలలో దేనిలోనైనా ఈ ప్రాజెక్టును రూపొందించవచ్చని ఆమె తెలిపారు. కాగా ఇదే అంశమై కార్య ప్రణాళిక/ప్రాజెక్ట్ ప్రతిపాదన తయారీ కోసం కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్ వార్ తో కలిసి జిల్లా అధికారులు, నర్వ మండల అధికారులతో బ్లాక్‌లోని ప్రధాన సవాళ్లు అవసరాలను చర్చించారు. ఈ ప్రాజెక్టు ప్రతిపాదనను ఈ నెల 25 వరకు సిద్ధం చేసి, నీతి ఆయోగ్‌కు సమర్పించాల్సి ఉంటుందని, అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి గురువారం సాయంత్రం వరకు తనకు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మోహన్, డాక్టర్ శైలజా,వైద్య శాఖ డీపివో బిక్షపతి, జిల్లా పశువైద్య అధికారి, నర్వ ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో అఖిల, సిడిపిఓ, మిషన్ భగీరథ, భూగర్భ జల వనరుల శాఖ ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి ఉచిత క్రికెట్ శిక్షణా శిబిరానికి కలెక్టర్ కు ఆహ్వానం

**నారాయణపేట టౌన్,మే 07,మన సాక్షి:**



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ కమిటీ ఆధ్వర్యంలో వేసవి ఉచిత క్రికెట్ శిక్షణా శిబిరం ప్రారంభ కార్యక్రమానికి రావాలని సేవా భారతి పాలమూరు విభాగ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ ని ఆహ్వానించారు. నారాయణపేట జిల్లా లో హెచ్ ఎస్ సి ఏ నిర్వహించు వేసవి క్రికెట్ శిక్షణ శిభిరంలో 23 సంవత్సరాల వయసున్న బాలబాలికలు తమ పేర్లనునమోదు చేసుకోవాలని డివైస్ ఓ వెంకటేశ్వర శెట్టి తెలిపారు. ఈనెల 9 నుండి జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో హెచ్ సి ఏ. ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి ఉచిత వికెట్ శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని ప్రాంతాల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సేవా భారతి పాలమూరు విభాగ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ సభ్యులు రమణ తెలిపారు. క్రీడాకారులకు నెట్స్ ,జంబుకిట్స్ ,ఫిట్నెస్ సామాగ్రితో పాటు ప్రతిరోజు అరటిపళ్ళు ,బిస్కెట్లు సమకూరుస్తున్నట్లు సేవా భారతి కమిటీ సభ్యులుపేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఉమ్మడి జిల్లా స్థాయి 2డే లీగ్ పోటీలలో పాల్గొనేందుకు అవకాశం ఉన్నట్టు అదేవిధంగా జూన్ లో నిర్వహించే హెచ్ సి ఏ. లీగ్ పోటీల కు ఎంపిక చేస్తారు. ఈ సదవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రతిభగల క్రికెట్ క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్అసోసియేషన్ కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సురేష్ కుమార్ పాల్గొంటారు అని రమణ తెలిపారు. సేవాభారతి సభ్యులు డాక్టర్ కృష్ణారెడ్డి రామ్ చందర్ అశోక్ రెడ్డి, కోచ్ అజయ్ పాల్గొన్నారు.

# నత్తనడకన ధాన్యం కొనుగోలు



**భీంగల్,మే 07,మన సాక్షి:**

భీంగల్ మండలం సహా పలు గ్రామాల్లో వడ్ల కుప్పలు కొనుగోలు కేంద్రాల్లో ఉండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం వస్తే చేతికొచ్చిన పంట నాశనం అవుతుందని రైతులు భయ పడుతున్నారు. సొసైటీ కేంద్రాల్లో కేవలం 10 మంది కూలీలతో రెండు సెంటర్లను నడుపుతూ నత్తనడక కొనసాగుతోంది. నంబర్ ప్రకారం కాకుండా వడ్లు తూకం వేస్తున్నారని రైతులు మండిపోతున్నారు. తక్షణమే కూలీల సంఖ్య పెంచి వేగంగా వడ్లు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# పట్టపగలు రెండు ఇళ్లలో చోరీ

**చింతపల్లి,మే 07,మన సాక్షి:**



చింతపల్లి మండల కేంద్రంలో పట్టపగలు రెండు ఇళ్లకు తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లో గుర్తుతెలియ వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి గ్రామానికి చెందిన కుకుడాల వెంకన్న, పాల్వాయి నిరంజన్ లు వారి ఇళ్లకు తాళాలు వేసి పనులపై వెళ్లారు. పట్టపగలు తాళాలు వేసి ఉన్న ఇండ్లను గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు 12:30 గంటల సమయంలో తాళాలు పగలగొట్టి ఇళ్లల్లోకి చొరబడ్డారు. కుకుడాల వెంకన్న అత్త భారతమ్మ వారి ఇంటి వద్దకు వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. ఆమెకు అనుమానం వచ్చి వెంకన్న, అతని భార్యకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి ఇంట్లో చూడగా కూడా వెంకన్న ఇంటి బీరువాలో ఉన్న 4 1/2 తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదును దొంగిలించినట్లు బాధితులు పోలీసుల ముందు వాపోయారు. అదేవిధంగా చింతపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి నిరంజన్ ఇంట్లో కూడా దోపిడీ చేసేందుకు బీరువాను పగలగొట్టి వెతికారు. నిరంజన్ ఇంట్లో కొంత నగదు మాత్రమే పోయినట్లు పోలీసులు గుర్తించారు. బాధితుడు కుక్కుడాల వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాంపల్లి సిఐ రాజు చింతపల్లి ఎస్ఐబి యాదయ్యలు చోరీకి పాల్పడ్డ ఇండ్లను పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నిర్దేశించిన టార్గెట్లను గడువులోపు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్,మే 07,మన సాక్షి:**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ అమలుపై జిల్లాలోని ఎంపీడీఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎవరి పరిధిలో వారికి ఇచ్చిన టార్గెట్లను నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలన్నారు. టార్గెట్లను 100 శాతం పూర్తి చేయకున్నా కనీసం 75 శాతమైనా చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. మద్దూరు, కోస్గి, నర్వ, ఊట్కూర్, నారాయణపేట, మద్దూరు, మక్తల్ ,మాగనూరు, కృష్ణ మండలాల టార్గెట్లను అడిగి తెలుసుకున్నారు. ఆయా మండలాలకు నిర్దేశించిన టార్గెట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లా టార్గెట్ల పరంగా వెనుకబడి ఉందని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే సమీక్షా సమావేశంలో మళ్ళీ ఇదే తరహా అసంపూర్తి టార్గెట్ల వివరాలు ఉండరాదని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ మొగులప్ప, డీపీఎంలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకున్న హెడ్ కానిస్టేబుల్

**శంకర్‌పల్లి,మే 07,మన సాక్షి:**



నగరంలోని ఫ్రిజమ్ పబ్లో ఓ దుండగుడు కాల్పులు జరుపుతుంటే కాలికి బుల్లెట్ గాయమైన భయపడకుండా ముందుకు వెళ్లి దుండగుడిని మర్రి వెంకట్ రెడ్డి పట్టుకున్నాడు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డుకు చెందిన వెంకట్ రెడ్డి సిసిఎస్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఫిబ్రవరి ఒకటవ తేదీన గచ్చిబౌలిలోని ఫ్రిజమ్ పబ్బులో మోస్ట్ వాంటెట్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ ఉన్నడని తెలుసుకొని పట్టుకోవడానికి వెళ్లగా దుండగుడు కాల్పులు జరపడంతో హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డికి కాలికి గాయమైన ముందుకు వెళ్లి దుండగుడిని పట్టుకున్నారు. బత్తుల ప్రభాకర్ పై వివిధ పోలీస్ స్టేషన్ లలో 80 కేసులు ఉన్నాయి. వెంకట్ రెడ్డి చూపిన ఉద్యోగ ధర్మం తెగువ చూసి తెలంగాణ డిజిపి,సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి.. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా పోలీస్ రియల్ హీరోస్ అవార్డ్ అందుకున్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ కు చెందిన మర్రి వెంకటరెడ్డికి పలువురు ప్రజలు, నాయకులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి

**అర్వపల్లి,మే 07,మన సాక్షి:**



వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ సత్యం కోరారు. మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాక లింగయ్య,పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ వి శశి కుమార్,క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, రైతులు ఉగ్గం లింగరాజు, గౌస్, భాస్కర్ రెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహెూత్సవం

**సూర్యాపేట,మే 07,మన సాక్షి:**



జిల్లా కేంద్రంలోని అలంకార్ రోడ్డులో సూర్యాపేట పట్టణ స్వర్ణకారులు సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 18వ ఆరాధన మహెూత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ కా లజ్ఞాన తత్వాలను బోధించిన యోగి, సంఘ సంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి వారు తన కాలజ్ఞానంలో రాసిన ఎన్నో విషయాలు నేడు నిజమవుతున్నాయని అన్నారు. ప్రపంచంలో ఏ వింత జరిగిన ఆనాడే బ్రహ్మంగారు చెప్పారని అంటూ ప్రజలు నేటికీ గుర్తు తెచ్చుకుంటారని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆయన బోధనలు మార్గదర్శనమని అన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు తొగటి మురళీ, పట్టణ అధ్యక్షులు ఆకారపు పరిపూర్ణాచారి, రాష్ట్ర సలహాదారులు నారాయణదాసు రామాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణదాసు నరసింహచారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాణాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి అనుముల బ్రహ్మాచారి, నాయకులు తాడూరి నరసింహచారి, తంగేళ్లపల్లి నరసింహచారి, తొగిటి భార్గవాచారి, దాసోజు సుధాకర్, వుల్లి సుధాకర్, కందుకూరి రమేష్, భాస్కరాచారి, శంకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉండ్రుగొండ దేవాలయ ఉత్సవాలకు ఆహ్వానం



**సూర్యాపేట,మే 07,మన సాక్షి:**

ఉండ్రుగొండ దేవాలయ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ సూర్యాపేట ఏ ఎస్పి నాగేశ్వరరావుకు, డీఎస్పీ పార్థసారధి లకు ఆ దేవాలయ అధ్యక్షులు చకిలం కృష్ణారావు బుధవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఛివ్వేంల మండలం ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి పురస్కరించుకొని ఈ నెల 10న రథోత్సవం 12న పౌర్ణమి సందర్భంగా సుదర్శన యాగం నిర్వహిస్తున్నందున హాజరు కావాలన్నారు. ఈనెల 10న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయం వద్ద నుండి పురవీధుల గుండా కోలాటాలు భజన లతో రథోత్సవం జరుగుతుందని తెలిపారు. భక్తులఅధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుండా శ్రీనివాస్ బోనగిరి విజయకుమార్ కలకోట నరసయ్య అబ్బారి వినోద్ కుమార్ గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా వాసవి మాత జయంతి



**నల్లగొండ ,మే 07 ,మన సాక్షి:**

వాసవి మాత శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతిని బుధవారం స్థానిక బీట్ మార్కెట్ లోని శ్రీ వాసవి మాత రామకోటిస్తూపదేవాలయంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వాసవి మాతను పంచామృతాలతో అభిషేకించి అనంతరం అందంగా అలంకరించిన అమ్మవారిని ప్రత్యేక ఆసనంపై ప్రతిష్ఠించు కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో వేట పండితుల మంత్రోచ్ఛరణాల నడుమ నిర్వహించారు .అనంతరం 108 నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు అనంతరం ఉన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం వాసవి మాత నగరోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఓరుగంట పరమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర్లు కోశాధికారి కుక్కదపు శ్రీనివాస్. మాజీ చైర్మన్ రేపాల భద్రాద్రి బండారు వెంకన్న పారేపల్లి శ్రీను ప్రోగ్రాం కన్వీనర్ మేడం విశ్వప్రసాద్ ఓరుగంటి కరుణ బండారు జ్యోతి వందనపు సుమతి, బండారు సంధ్య సోమ హైమావతి మురారి శెట్టి నందిని, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు

**సూర్యాపేట,మే 07,మన సాక్షి:**



పార్వతి దేవి అంశయైన శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సోను శుక్ల మూలవిరాట్ శ్రీ వాసవి మాతకు, శ్రీ గణపతి, శ్రీ నగేశ్వర స్వామి, వాసవి మాత ఉత్సవ విగ్రహం కు 108 కలశములచే పంచామృత అభిషేకం నిర్వహించారు. వాసవి మాత జన్మదిన సందర్భంగా 102 ఆర్యవైశ్య గోత్రీకులచే ప్రత్యేక కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత పారాయణం, శ్రీ లలిత మాత పారాయణాన్ని భక్తులు సామూహికంగా నిర్వహించగా దేవాలయ అర్చకులు గణపతి పూజ పుణ్యాహవాచనం మంటపారాధన తదితర పూజలు నిర్వహించారు. 102 ప్రసాదాలు, 102 మంగళహారతులతో అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు సింగరీ కొండ సురేందర్ ఈగ వెంకటేశ్వర్లు కోశాధికారి పోలా రాధాకృష్ణ కమిటీ సభ్యులు సింగిరి కొండ రవీందర్, మీలా వాసుదేవరావు తోట శ్యాం ప్రసాద్ గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, ఈగ రామయ్య, పాలవరపు రామమూర్తి,చిలుకల శ్రీనివాస్, భక్తులు బిక్కు మల్ల కృష్ణ,పబ్బతి వేణుమాధవ్ బచ్చు పురుషోత్తం, మిట్టపల్లి రమేష్ స్వాతి, గుండా ప్రేమలత,గుండా సుధా మాధురి, జ్యోతి, తేడ్ల పల్లవి, తోట కమల, మిట్టపల్లి శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు..

# బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలించాలి

**మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలి**

**కార్మికులకు కనీస వేతనము అమలు చేయాలి....**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట మే 7 మనసాక్షి**

అధికారులందరు సమన్వయము చేసుకుంటూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలిమినేషన్ %ఆ% ఏరాడిక్షన్ అఫ్ చైల్డ్ %ఆ% ఆడాలసెంట్ లేబర్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలని పనులలో పెట్టుకుంటే యజమానులపై కేస్ తో పాటు జరిమానా వేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు.వచ్చే 15 రోజులలో తహసీల్దార్ లు, ఎంపిడిఓ లతో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.ఇటుక బట్టీలు, ఫ్యాక్టరీలలో, దుకాణాలలో ఉన్న బాల కార్మికుల్ని గుర్తించాలని అలాగే మున్సిపల్ కమిషనర్లు ట్రేడ్ లైసెన్స్, టాక్స్ వసూలు, శానిటేషన్ చేసేటప్పుడు దుకాణాలలో బాల కార్మికులని గుర్తించాలని, గ్రామాలలో పంచాయతీ సిబ్బంది మహిళ సంఘాలు, అంగన్వాడీ టీచర్లు ద్వారా గుర్తించి మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కి వివరాలు తెలిపితే బాల కార్మికుల్ని బడిలో చేర్పించి, వారికీ హాస్టల్ వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.వ్యవసాయ శాఖ సిబ్బంది తల్లి దండ్రులకి పిల్లలను వ్యవసాయ పనులకి తీసుకెళ్లకుండా అవగాహన కల్పించి బడిలోచదువుకునేలా ప్రోత్సాహించాలని అన్నారు. ఆపరేషన్ ముష్కాన్, స్మైల్ నిర్వహించినప్పుడు గుర్తించిన పిల్లలను వైద్య ఆరోగ్య శాఖ కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో ధైర్యం నింపి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ వారు ద్వారా పునరావాసం కల్పించాలని తెలిపారు. ఇటుకబట్టీల వారు ఫ్యాక్టరీ చట్టం ప్రకారం కార్మిక శాఖ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కార్మికులు ఎంత మంది ఉన్నారు,వారి ప్రాంతం వయస్సు లకి సంబందించిన వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేకపోతే తనిఖీ లు చేపట్టలని, బొగ్గు బట్టిలపై అటవీ శాఖ అధికారులు తనిఖీలు చేయాలని సూచించారు.సంచార జాతులకి సంబందించిన వారి పిల్లలను, ఇటుక బట్టి లకి వారి చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు నుండి రేషన్ ఇప్పించాలని, 5-18 సం. ల పిల్లలను వెల్ఫేర్ హాస్టల్స్ లో చేర్పించాలని సూచించారు.

సూర్యాపేట జిల్లా ను బాల కార్మికులు లేని జిల్లాగా చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. సహాయ కార్మిక కమీషనర్ అరుణ, డిస్ట్రిక్ట్ ప్రోటెక్షన్ ఆఫీసర్ రవి కుమార్, డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు,డిపిఓ యాదయ్య, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ రమణ రావు,డి ఎం హెచ్ ఓ కోటాచలం, ఇండస్ట్రీస్ జి యం సీతారాం నాయక్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మెప్మా పిడి రేణుక, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్,టి ఎస్ ట్రాన్స్ కోఅధికారులు,సి సెక్షన్ సూపర్టిడెంట్ శ్రీనివాసరాజు, కార్మిక శాఖ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్గివీరుడు అల్లూరికి అశ్రునివాళి



**రామసముద్రం,మే 07, మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు, భరతమాత ముద్దుబిడ్డ, తెలుగు జాతి గర్వపడే విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా తిరుపతిలోని రుద్రరాజు సంపూర్ణమ్మ గార్డెన్స్ లో రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. అల్లూరి అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సీతారామరాజు స్వాతంత్రం కోసం మన్యం వాసుల్లో చైతన్యం తీసుకొచ్చిన విధి విధానాలను గుర్తు చేసుకుంటూ, ఆంగ్లేయుల చేతిలో అసువులు బాసిన అల్లూరికి ఘనంగా నివాళులు అర్పించారు. వందేమాతరం నినాదంతో రెండు నిమిషాలు మౌనం పాటించి అల్లూరి సీతారామరాజును స్మరించుకుంటూ, ఆయన చేసిన సేవలను కొనియాడుతూ అశ్రు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ హెచ్ విఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, అఖిల భారతీయ క్షత్రియ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోనేటి రవిరాజు, రాయలసీమ కార్యదర్శి సుందర్ కుమార్ రాజు, నాయకులు మాధవరాజు, భాస్కర్ రెడ్డి, సాయి కృష్ణమరాజు, శంకర్ రాజు, కాంట్రాక్టర్ గిరిరాజు, వేణుగోపాల్, రమణయ్య, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, లోక్ సింగ్, షణ్ముగం, రుక్మాంగదరాజు, కృష్ణంరాజు, చంద్రశేఖర్ రాజు, సాల్వ వెంకట మునిరాజు, బాలాజీ, రామస్వామి, సాయిబాబా, మనోహర్ యాదవ్, సంపూర్ణమ్మ, వాణి, నీరజ, భార్గవి, జయంతి, చిన్నపరాజు, కిరణ్, సుధాకర్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం నిధులు మంజూరు చేయాలి

**శాలిగౌరారం,మే 07,మన సాక్షి:**

శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలో తాగు నీటి సమస్య పరిష్కారానికి 30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీకి పంపిన లేఖలో పేర్కొన్నారు.ఊట్కూరు గ్రామంలో తాగునీటికి ప్రజలు అల్లాడుతున్నారని, భూ భారతి చట్టం అవగాహన సదస్సులో గ్రామస్థులు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారని, వెంటనే వారి దాహార్తిని తీర్చడానికి జిల్లా మినరల్ ఫండ్ గ్రాంట్ నుండి 30 లక్షలకు బడ్జెట్ మంజూరీ చేయాలని కలెక్టర్ కు విన్నవించారు.తక్షణమే నిధులు మంజూరీ చేసి గ్రామస్థులకు కృష్ణా తాగు నీటిని అందించాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపిడిఓ

**కంగ్టి, మే 07, మన సాక్షి :-**



ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు ప్రతీరోజు గరిష్ట వేతనం అందేట్లు పనులు కల్పించాలని ఉపాధి సిబ్బందికి ఎంపీడీఓ సత్తయ్య ఆదేశించారు. బుధవారం కంగ్టి మండలం గాజుల పాడ్ గ్రామంలో ఆయన ఉపాధి పనులను పరిశీలించారు.గ్రామానికి చెందిన రైతు బలిరామ్ పంట చేనులో గుళికరాళ్ల కట్టలు వేసే పనులను ఎంపీడీఓ పరిశీలించారు. గ్రామ శివారులో 250 మంది కూలీలు పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కూలీలకు అవగాహన కల్పిస్తూ మూడు మీటర్ల పొడువు, ఒక మీటరు వెడల్పుతో రెండు అడుగుల ఎత్తుగా కట్టలు వేస్తే గరిష్టంగా రూ. 307లు వేతనం లభిస్తుందని. వివరించారు. కార్యక్రమంలో ఏపీఓ నర్సింలు, కూలీలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి



**రామసముద్రం,మే 07,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండల కేంద్రంలోని బజారు వీధిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో బుధవారం శ్రీవాసవి మాత జయంతి మహోత్సవం ఆర్యవైశ్య సంఘంకుటుంబ సభ్యులు భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.ఈనేపథ్యంలో ఆలయాన్ని పచ్చని తోరణాలు కట్టి బెంగళూరు నుండి పలు రకాల పుష్పాలతో అలంకరణ చేసారు. ఉదయం సుప్రభాతసేవతో అమ్మవారిని మేల్కొల్పి అర్చనలు అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఆభరణాలు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహాకార ప్రధక్షణం గబ్బురి మధుసూదన్ దంపతుల వారిచే చండిహోమం ఆలయ పూజారి బి. శ్రీనివాసులు వేదమంత్రాలతో నిర్వహించారు. సహస్ర కుంకుమార్చన, పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు.ఎంపిడిఓ భానుప్రసాద్, భాస్కర్ గౌడ్ రెవిన్యూ సిబ్బంది వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు వారికి ఆలయ పూజారి అమ్మ వారిని దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆర్య వైశ్య మహిళలు అమ్మవారికి దీపాలు మోసి మొక్కులు చెల్లించుకున్నారు.రాత్రి లక్ష్మి కాంత రాజు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలోశ్రీ వాసవిమాతకు పూలంగి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీవాసవి మాత జయంతి వేడుకలో పాల్గొన్నా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు నరసింహులు శెట్టి, యువజన సంఘం జై కుమార్, మహిళా సంఘం సుబ్బమ్మ, వాసవి క్లబ్ అధ్యక్షురాలుపూర్ణిమ, శ్రీనివాసులు, (శ్రీనివాస జ్యులరీ ) గబ్బురి సుదర్శన్ బాబు,వై శ్రీరాములు శెట్టి నాగభూషణ్ శెట్టి,లక్ష్మి కాంతరాజు చిన్ని (మెడికల్) రాజశేఖర్, నాగరాజు (అప్పి )బద్రీనాథ్,రమేష్ సురేష్ (చిన్న )మధుసూదన్, హార్డ్ వేర్ రమేష్, సురేష్, ఆదేప్పశెట్టి,దినేష్ మురగన్ ఏంటర్ ప్రయిస్ నాగేంద్ర, మణికంత మధు,హరీష్, సత్యనారాయణ ,హొటల్ చలపతి, శ్రీనాథ్, నరసన్న,సుబ్రహ్మణ్యం శెట్టి,నెట్ మహేష్ ఆర్య వైశ్య కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం వారిచే అన్న దాన కార్యక్రమం చేపట్టారు.

# సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి



**మేళ్లచెరువు,మే07,మన సాక్షి:**

వివిధ అంశాలలో నైపుణ్యం పెంచుకునేందుకు స్టూడెంట్లు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని మేళ్లచెరువు ఎంఈఓ వెంకటరెడ్డి కోరారు.డ్రాయింగ్,గేమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్,సైన్స్ వంటి అంశాలపై మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ లో 15 రోజుల పాటు స్టూడెంట్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.స్టూడెంట్లు దీనిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.


# నర్సరీని సందర్శించిన ఎంపీడీవో సత్తయ్య

**కంగ్టి, మే 07, మన సాక్షి :**




వన నర్సరీలో మొక్కల పెంపకం వేగవంతం చేయాలని ఎంపీడీఓ సత్తయ్య ఆదేశించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల గాజుల పాడ్ గ్రామంలోని వన నర్సరీని ఆయన ఏపీఓ నర్సిహులుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలం సమీపిస్తున్నందున మొక్కలు విరివిగా పెంచి పంపిణీకి సిద్ధంగా ఉంచాలని నర్సరీ నిర్వాహకులకు సూచించారు. ప్రతిరోజు రెండు పూటలు మొక్కలకు నీరు పోయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సరీ నిర్వాకులు గ్రామపంచాయతీ ఉన్నారు.

# మస్తాన్ షా దర్గా లో ఘనంగా దీపారాధన








**రామసముద్రం మే7 మన సాక్షి**

అన్నమయ్య జిల్లామండల కేంద్రంలోని దిన్నిపల్లె సమీపం లోని గాంధీనగర్ లో మోక్సీత గ్రానైట్ ఎదురు గా ఉన్న శ్రీ హాజ్రత్ మాన్ ఫీర్ సయ్యద్ మస్తాన్ షా ఖాధారీ ఏడవ ఉరుసు సందర్భంగా బుధవారం సాయంత్రం దర్గా కమిటీ సభ్యులు మన్ ఫీర్ సయ్యద్ గౌస్ షా ఖాధరీ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో కన్నులపండువగా దర్గాలో దీపారాధన నిర్వహించారు . ఈ సందర్భంగా దర్గాను విద్యుత్ దీపాలతో అలంకకరణ చేశారు .ప్రత్యేక ప్రార్ధన లు చేసి హిందూ ముస్లిం మహిళలు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.దర్గా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉరుసు జరిగిన మరుసటి రోజు హాజ్రత్ మాన్ ఫీర్ సయ్యద్ మస్తాన్ షా ఖాధరీ దర్గా లో దీపారాధన నిర్వహించడం ఆనవాయితీగ వస్తుందన్నారు. అలాగే ప్రతి పౌర్ణమి రోజున దీపారాధన నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.ఈ వేడుక చూడడానికి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసారన్నారు . ఈకార్యక్రమంలో మన్ ఫీర్ సయ్యద్ బృహన్ షా ఖాదరీ (మైసూర్ )మన్ ఫీర్ సయ్యద్ గౌస్ షా ఖాదరీ (బాబు),సయ్యద్ బాబా, ఇమ్రాన్ షా ఖాదరీ, హాజ్రత్ హాజ్జర్ షా ఖాదరీ, తోషిఫ్ ఖాదరీ, మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్ బాషా, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నా భక్తులకు దర్గా కమిటీ సభ్యులు అన్న దానం చేశారు.

# వాసవిభవంలో వాసవి మాత జయంతి ఉత్సవాలు




**నల్లగొండ, మే 07 ,మన సాక్షి.**

స్థానిక వాసవి భవన్ లో వాసవి మాత కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను బుధవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేసి అనంతరం మహిళా భక్తులు కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యామ మురళి. వనమా మనోహర్ ,గుబ్బ శీను, కోటగిరి దైవదినము.లక్షశెట్టి శ్రీనివాస్ . కోటగిరి రామకృష్ణ వీరెల్లిసతీష్. గజవే ల్లి సత్తయ్య . నల్లగొండ శ్రీనివాస్. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలకు రైతు గుర్తింపు కార్డు ప్రమాణికం

## - ఏడిఏ నూతన్ కుమార్

**కంగ్టి , మే 07, మన సాక్షి :-**



ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరుడికి గుర్తింపు కార్డు ఇచ్చినట్టుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో కూడిన విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్) కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఏడిఏ నూతన్ కుమార్ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని ముకుంద తండాలో రైతులకు గుర్తింపు కార్డులు నమోదు చేస్తున్న తిరును ఆయన సందర్శించారు. క్లస్టర్ పరిధిలోని రైతులందరికీ రైతు గుర్తింపు కార్డు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఈవో స్వాతికి సూచనలు చేశారు. భూమి ఉన్న ప్రతి రైతు, రైతు గుర్తింపు కార్డులు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు ఉన్నారు.

# పింఛను డబ్బు గోల్‌మాల్ కేసులో పురోగతి

హైదరాబాద్: జాతీయ పారిశ్రామిక భద్రతా అకాడమీ(నిసా) ఉద్యోగులకు సంబంధించిన పింఛను డబ్బు దారి మళ్లించిన కేసు దర్యాప్తులో ఈడీ పురోగతి సాధించింది. ఈ వ్యవహారంలో 'నిసా'లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగుల హస్తం ఉన్నట్లు గుర్తించింది. హకీంపేటలోని 'నిసా'లో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించి పింఛను ఖాతాలో ఉన్న రూ.60 లక్షలు గోల్‌మాల్ అయ్యాయి. నకిలీ చెక్కులు ఇచ్చి కొందరు ఉద్యోగులకు సంబంధించిన పింఛను డబ్బు కొట్టేశారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ పనులు ప్రారంభం



పట్టణంలోని 20వ వార్డు రెడ్డి కాలనీలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లినింగ్ పనులను మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఏనాడు కూడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ పనులు చేయలేదన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీనే రాయడం వల్ల ప్రజలను దోమల బారిన నుండి కాపాడిన వారం అవుతామని పట్టణంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మొత్తం చేయించి తిరిగి వాడకంలోకి తీసుకురావాలని కంకణ బద్దలై ఉన్నారని, డ్రైనేజీ వ్యవస్థను బాగు పరచడానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎప్పటికప్పటికీ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# వారిని అదుపులోకి తీసుకోవాలంటూ సీఎం ఆదేశాలు

**తెలంగాణ:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అప్రమత్తత ప్రకటించారు. రాజకీయాలకు అతీతంగా యంత్రాంగం పనిచేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సర్వీసుల ఉద్యోగుల సెలవులు రద్దు చేసి, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అలానే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు.

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం కేంద్ర ప్రభుత్వం.. ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దేశప్రజలంతా ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. దేశ భద్రత, ప్రజల సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో రాష్ట్రం తరఫున చేపట్టాల్సిన చర్యలపై సీఎం కీలక సూచనలు చేశారు. ఈ సమయంలో ప్రజలకు మనమంతా భారత సైన్యంతో ఉన్నామనే స్పష్టమైన సందేశం వెళ్లాలన్నారు. రాజకీయాలకు, పార్టీ లకు తావు లేకుండా మొత్తం యంత్రాంగం ఒక్కటిగా పని చేయాలని స్పష్టం చేశారు.

ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇతర సంబంధిత వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యవసర సర్వీస్‌లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ సీఎం రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు.



మంత్రులు, ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షల్లో పాల్గొనాలని, విదేశీ పర్యటనలు తక్షణమే రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని మూడు పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానించాలని ఆదేశించారు.

**అలాంటి పని చేస్తే కఠిన చర్యలు..**

ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని.. అత్యవసర మెడిసిన్, ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని, బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిలువలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్స్ అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలన్నారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని సూచించారు. భద్రత పెంచండి:

ఆ సంస్థల వద్ద భద్రత పెంచండి..

అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్ధతను పెంచాలని శాంతిభద్రతలకు భంగం కలుగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. నగరంలో ఉన్న అన్ని విదేశీ రాయబార కార్యాలయాలు, ఐటీ సంస్థల వద్ద భద్రత పెంచాలని సూచించారు.

హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ సెక్యూరిటీ మీద దృష్టి సారించాలన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే పీస్ కమిటీ లతో మాట్లాడాలని హిస్టరీ షీటర్ లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ డిపార్ట్ మెంట్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలించారు.

## సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడంటే..?



**తెలంగాణ:** గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల సందడి నెలకొంది. గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎన్నికల గురించే చర్చలు జరుగుతున్నాయి. ఆశావహులు ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కొందరు ఆశావాహులు అయితే ప్రత్యేకంగా గ్రామాలకు మేనిఫెస్టోలు విడుదల చేస్తూ, గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి కీలక అప్డేట్ ఇచ్చారు.

తెలంగాణలోని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులకు పోటీ చేసే ఆశావహులు ఓటర్లను ఆకర్షించేందుకు ఇప్పటికే ప్రచారాలు మ్నెదలుపెట్టారు. కొన్ని గ్రామాల్లో అయితే ప్రత్యేక మేనిఫెస్టోలు, సర్పంచ్ పదవుల వేలం పాటలు కూడా నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని ఆశగా చూస్తున్నారు. త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని గతంలో పలువురు మంత్రులు కూడా చెప్పారు. అయితే తాజాగా.. స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక అప్డేట్ వచ్చింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జూన్ చివరి వారంలో నిర్వహిస్తామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. మొదట జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఆ తర్వాత జూలై చివరి వారంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు.

స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు..

ఇక తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే.. తెలంగాణలో మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి చేరుతాయి ఇది సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితిని దాటుతుంది. అయితే ఈ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది, తద్వారా న్యాయ సమీక్ష నుండి రక్షణ పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ బిల్లు ప్రస్తుతం గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ బిల్లు ఆమోదం పొందితే, తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పెరుగుతుంది.

తెలంగాణ రాష్ట్రంలోని 540 మండలాల పరిధిలో ఉన్న 12,966 గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే, 1,14,620 వార్డులకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేసింది. గత ఎన్నికల్లో 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

## మాక్‌డ్రిల్ చేసేటప్పుడు.. ఫాలో కావాల్సిన సేఫ్టీ గైడ్ లైన్స్?

**హైదరాబాద్:** భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులపై అవగాహన కోసం నేడు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లో 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో సాయంత్రం 4:15 గంటలకు సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్, మౌలాలిలో డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహిస్తారు. ఇందులో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొంటారు. మాక్ డ్రిల్ సమయంలో ప్రజలు తీసుకోవాల్సిన సేఫ్టీ గైడ్ లైన్స్, ఏం చేయాలి? ఏం చేయొద్దనే విషయాలు ఓసారి తెలుసుకుందాం.

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఇవాళ తెల్లవారుజామున పాక్ ఆక్రమిత కశ్మీర్, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడులు చేశాయి. ఈ దాడుల్లో దాదాపు 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారని భద్రతా వర్గాలు వెల్లడించాయి. ఇక భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో.. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ఎలా స్పందిచాలనే దానిపై నేడు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు.

హైదరాబాద్ నగరంలోనూ 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో సాయంత్రం 4:15 గంటలకు నాలుగు కీలక ప్రాంతాల్లో డిఫెన్స్ మాక్ డ్రిల్ జరగనుంది. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీవో, మౌలాలిలోని ఎన్ఎఫ్‌సీ వద్ద ఈ డ్రిల్ ఉంటుంది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎస్‌డీఆర్ఎఫ్, వైద్య సిబ్బంది, రెవెన్యూ అధికారులు ఈ డ్రిల్‌లో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఎయిర్ రైడ్ డ్రిల్‌లో భాగంగా రెండు నిమిషాల పాటు సైరన్లు మెగనున్నాయి. ఇది కేవలం శిక్షణ కోసం మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు స్పష్టం



చేశారు. కాగా, మాక్ డ్రిల్ సమయంలో ప్రజలు తీసుకోవాల్సిన భద్రతా చర్యలను అధికారులు వెల్లడించారు. అవేంటో ఓసారి చూద్దాం.

**ప్రజలకు సేఫ్టీ గైడ్ లైన్స్..**

1హైదరాబాద్ నగరంలో సాయంత్రం 4 గంటలకు రెండు నిమిషాల పాటు సైరన్లను మోగిస్తారు. 14.15 గంటలకు డ్రిల్ ప్రారంభం అవుతుంది. 1ఆ సమయంలో ప్రజలెవరూ ఆందోళన చెందొద్దు. 1ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. 1ప్రజలు వెంటనే సురక్షితమైన ప్రదేశానికి చేరుకోవాలి. 1బయటకు కనిపించకుండా భూగర్భ ప్రాంతాలు, షెల్టర్లలో తలదాచుకోవాలి. 1టీవీ, ప్రభుత్వ యాప్‌ల ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోవాలి. 1ఎట్టి పరిస్థితుల్లోనూ పుకార్లను నమ్మకూడదు. 1ఒకవేళ బయట ఉంటే నేలపై పడుకుని తలను చేతులతో కప్పుకోవాలి. 1అధికారుల సూచనల ప్రకారం ఎత్తైన భవనాల్లోఉంటే ఎస్కలేటర్లు వాడకుండా మెట్ల ద్వారానే కిందికు దిగాలి. 1శత్రు దేశాలకు చెందిన యుద్ధ విమానాలకు కనబడకుండా ఉండటానికి లైట్లను ఆపివేయాలి. 1వీధి లైట్లు, భవనాల లైట్లు, ప్రకటనల లైట్లు అన్నీ ఆపివేయాలి. 1ఇళ్లలోని, కార్యాలయాలలోని కిటికీల కర్టన్లు మూసేయాలి. 1ఇంట్లో ఉంటే విద్యుత్ ఉపకరణాలు, గ్యాస్, స్టవ్ వంటి వాటిని ఆపివేయాలి. 1 ప్రమాదం తొలగిపోయిందని అధికారులు చెప్పేవరకు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలి.

## బ్యాగ్ మర్చిపోయి సికింద్రాబాద్‌లో దిగేసిన ప్రయాణికుడు..

**తెలంగాణ:** తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా రామాయంపేట మండలం దాయారాకు చెందిన రమేష్ పటేల్ అనే ప్రయాణికుడు గుజరాత్ నుండి తిరిగి వస్తుండా.. సికింద్రాబాద్‌లో తన బ్యాగ్ మర్చిపోయాడు. దానిలో దుస్తులు, రూ. 3.13 లక్షల నగదు ఉన్నాయి. రాజమహేంద్రవరంలో జీఆర్పీ , ఆర్పీఎఫ్ సిబ్బంది ఆ బ్యాగును గుర్తించి.. ఆ బ్యాగ్‌లో ఆహ్వాన పత్రికలోని ఫోన్ నంబర్ ద్వారా అతనికి సమాచారం అందించారు. రమేష్ పటేల్ తన బ్యాగును తిరిగి పొందడంతో సంతోషం వ్యక్తం చేశాడు. ఈ ఘటనలో సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

భారతీయ రైల్వేలు కేవలం ప్రయాణ సాధనమే కాదు.. దేశంలోని వివిధ ప్రాంతాలు, భాషలు, సంస్కృతుల కలయికకు వేదిక. నిత్యం లక్షలాది మంది రైళ్లలో తమ గమ్యస్థానాలకు చేరుకుంటారు. అయితే.. ఈ ప్రయాణాల్లో కొన్నిసార్లు వస్తువులు లేదా బ్యాగ్స్ లాంటివి మర్చిపోవడాలు, పోగొట్టుకోవడాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా లగేజీ విషయంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయినప్పటికీ.. పొరపాటున తమ విలువైన వస్తువులను రైళ్లలో వదిలి వెళ్లిన వారికి రైల్వే సిబ్బంది మానవత్వంతో సహాయం చేస్తున్న ఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి.

తాజాగా తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా రామాయంపేట మండలం దాయారాకు చెందిన రమేష్ పటేల్ అనే ప్రయాణికుడు తన కుటుంబ సభ్యులు.. బంధువులతో కలిసి గుజరాత్‌కు వెళ్లారు. తిరిగి వస్తుండగా అహ్మదాబాద్‌లో భావనగర్ టెర్మినల్-కాకినాడ పోర్టు రైలు ఎక్కారు. దురదృష్టవశాత్తూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో దిగిపోతూ తన లగేజీ బ్యాగును రైలులోనే మర్చిపోయారు. ఆ బ్యాగులో దుస్తులతో పాటు రూ. 3,13,460 నగదు ఉంది. ఈ డబ్బు ఆయన తన కుమార్తె వివాహం కోసం దాచి ఉంచినట్లు తెలిపారు.

ఆదివారం మధ్యాహ్నం 3.55 గంటల సమయంలో ఆ రైలు రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌కు చేరుకున్న తర్వాత.. అక్కడి జీఆర్పీ (గవర్నమెంట్ రైల్వే పోలీస్) మరియు ఆర్పీఎఫ్ (రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్) సిబ్బంది సాధారణ తనిఖీలు చేస్తుండగా ఒక కోచ్‌లో ఆ లగేజీ బ్యాగ్ కనిపించింది. వారు వెంటనే బ్యాగును తెరిచి చూడగా అందులో నగదు.. దుస్తులు ఉండటం గమనించారు. వెంటనే స్పందించిన సిబ్బంది.. బ్యాగులో ఉన్న ఆహ్వాన పత్రికలో ఉన్న ఫోన్ నంబర్ల ఆధారంగా ప్రయాణికుడిని గుర్తించి సమాచారం అందించారు.

బాధిత ప్రయాణికుడు రమేష్ పటేల్ సోమవారం రాజమహేంద్రవరం జీఆర్పీ స్టేషన్‌కు చేరుకుని తన బ్యాగును క్షేమంగా తిరిగి పొందారు. తన కుమార్తె వివాహం కోసం దాచిన డబ్బు తిరిగి రావడంతో ఆయన ఆనందానికి అవధులు లేవు. ఈ ఘటనలో అప్రమత్తంగా వ్యవహరించిన జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బందిని జీఆర్పీ డీఎస్పీ జయరామ్ ప్రత్యేకంగా అభినందించారు. వారి నిజాయితీకి ప్రశంసించారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికీ.. రైల్వే సిబ్బంది మానవతా దృక్పథానికి ఇది ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. ప్రజలు రైలు ప్రయాణాలను ఎంచుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. సుదూర ప్రాంతాలకు చేరుకోవడానికి అనువైనదిగా ఈ రైలు ప్రయాణం ఉంటుంది. అంతేకాకుండా, రైల్వే శాఖ ప్రయాణికుల భద్రత కు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. ఇలాంటి ఘటనలు రైలు ప్రయా ణాలు సురక్షితమైనవనే భావనను మరింత బలపరుస్తాయి. అప్రమ త్తంగా ఉండటం ఎంత ముఖ్యమూ.. సిబ్బంది సహాయక స్వభావం కూడా ప్రయాణికులకు భరోసా కలిగిస్తుంది.

## నగర శివారులో 15 ఎకరాల ఆక్రమణపై..

## హైడ్రా పంజా..

**తెలంగాణ:** హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడానికి.. అక్రమ కట్టడాలను తొలగించడానికి ఏర్పాటైన హైడ్రా చేస్తున్న పనులను ప్రజలు ఎంతోగానో ప్రశంసిస్తున్నారు. తాజాగా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామంలో హైడ్రా ఒక పెద్ద ఎత్తున ఆక్రమణను తొలగించింది. సర్వే నంబర్ 354లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారు. ఇందులో కేఎల్ యూనివర్సిటీ వారు ఆక్రమించిన 5 ఎకరాల భూమి కూడా ఉంది. వాస్తవానికి ఈ భూమిని రాజీవ్ స్వగృహ నిర్మాణాల కోసం 2009లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అయితే నిర్మాణాలు చేపట్టకపోవడంతో స్థానిక నాయకులుగా చలామణి అవుతున్న కొందరు ఈ భూమిపై కన్నేశారు. ఎవరికి తోచిన విధంగా వారు ప్రహరీలు నిర్మించుకుని, షెడ్లు వేసి ఆక్రమణలకు పాల్పడ్డారు. దీంతో స్థానికులు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని ఎకరాల కొద్దీ ఆక్రమించుకుంటు న్నారని ఫిర్యాదు రావడంతో హైడ్రా అధికారులు వెంటనే స్పందించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే చేసి అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించారు. అనంతరం నివేదికను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారికి అందజేశారు. రంగనాథ్ గారు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని .. వెంటనే ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అధికారులు ఆక్రమణలను కూల్చివేసి అక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అలాగే.. ఇది హైడ్రా కాపాడిన ప్రభుత్వ భూమి అని పెద్ద బోర్డును కూడా ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ పార్టీలోకి రావాలని నన్ను అడిగారు..

**తెలంగాణ:** అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయాల్లో ఉహించిన పరిణామాలు చోటు చేసుకున్నాయి. పదేళ్లు అధికారంలో కొనసాగిన బీఆర్ఎస్ ఓటమి పాలు కాగా.. కాంగ్రెస్ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. అయితే కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టిన కొద్ది రోజులకే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కారు దిగి హస్తం గూటికి చేరుకున్నారు. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. ఈ నేపథ్యంలో పార్టీ మార్పుపై తాజాగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. . అయితే తాను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదని అందుకే ఆఫర్ తిరస్కరించినట్లు సంజయ్ వెల్లడించారు. కోరుట్లలో జరిగిన ఓ అధికారిక సమావేశంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. 'రాజకీయాలతో బతికేందుకు రాలేదు. రాజకీయాలతో ప్రజలకు సేవ చేసేందుకు వచ్చాం. చాలా మందికి రాజకీయాలంటే కమీషన్లు ఇచ్చుడు.. పైసలు తీసుకునుడు. నేను అలా కాదు. డాక్టర్ సంజయ్‌ను కొనలేరు. చాలా మంది నాయకులు పార్టీలు మారారు. పక్కనే ఉన్న జగిత్యాల ఎమ్మెల్యే కూడా పార్టీ మారిండు. అట్ల చాలా మంది మారిన్రు. నన్ను కూడా మారాలని అడిగ్రను. అప్పుడు నేనన్నా.. డాక్టర్ సంజయ్‌ను కొనాలంటే వాళ్ల బాబులు, తాతలు రావాలని చెప్పిన. అది నా ధైర్యం. ఎందుకంటే నిజాయితీగా బతుకుతా కాబట్టి. వంద మంది ప్రాణాలు కాపాడినోన్ని. పిచ్చి రాజకీయాలు, చిల్లర రాజకీయాలు నేను చేయను. భవిష్యత్తులో చేయబోను. ఆ నాయకుడ్ని.. ఈ నాయకుడ్ని తిట్టి బతక. నేను మంచోడ్నా.. చెడ్డోన్నా.. నా గురించే చెప్పుకుంటా. వందకు వంద శాతం నాకు కావాల్సింది నా ప్రజలు బాగుండాలి.' అని ఎమ్మెల్యే సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల వ్యవహారం ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ వ్యవ హారంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే కొందరు పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు ప్లేటు మార్చారు. తాము బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నామని.. పార్టీ ఫిరాయింపు ఆరోపణల్లో వాస్తవం లేదని అఫిడవిట్లు దాఖలు చేశారు.

## భూ నిర్వాసితులకు తీపి కబురు..

**వేములవాడ:** వేములవాడలో రోడ్డు విస్తరణ పనుల కోసం భూసేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 350 కుటుంబాలకు నష్టపరిహారం కింద గజానికి రూ. 30 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని కలెక్టర్ స్పష్టం చేశారు. నష్టపరిహారం కోసం రూ. 47.80 కోట్లు జమ అయ్యాయని తెలిపారు. ఇతర జిల్లాల్లోనూ భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్ల విస్తరణ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రంలో రహదారుల విస్తరణ పనులు శరవేగంగా జరుగుతుండటం అభివృద్ధికి సంకేతం అయినప్పటికీ.. ఈ ప్రక్రియలో భూములు కోల్పోతున్న అనేక కుటుంబాలు నష్టపరిహారం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అయితే.. వేములవాడ పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో అర్హులైన వారికి నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం కొంత ఊరట కలిగిస్తోంది.

వేములవాడ పట్టణంలోని మూలవాగు నుండి ప్రఖ్యాత శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు 80 ఫీట్ల రోడ్డు విస్తరణ కోసం భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులను ఆయన స్వయంగా పరిశీలించి.. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని స్పష్టం చేశారు. గత 50 ఏళ్లుగా రోడ్ల విస్తరణ పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతాయని ఆయన తేల్చి చెప్పారు.

నష్టపరిహారం కింద రూ. 47 కోట్ల 80 లక్షల రూపాయలు ప్రభుత్వం కలెక్టర్ ఖాతాలో జమ చేసిందని.. నిర్వాసితులందరికీ న్యాయమైన పరిహారం అందుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఆలయం వద్ద రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణ కోసం సర్వే చేసి త్వరగా నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కూడా ఆదేశించారు.

315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలకు గాను ఇప్పటివరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తయిందని.. మిగిలినవి కూడా త్వరలో అందిస్తామని అధికారులు తెలిపారు. భూ సేకరణ చట్టం 2013లోని సెక్షన్ 12 ప్రకారం భూసేకరణకు పూర్తి అధికారాలు తమకు ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు చట్టంపై అవగాహన పెంచుకుని వారంలోగా సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే నష్టపరిహారం అందజేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

**వేములవాడ రాజన్న సేవలో ఎమ్మెల్సీ కవిత**

వేములవాడలో జరుగుతున్న ఈ తరహా చర్యలు రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ భూములు కోల్పోతున్న వారికి ఒక ఆశాకిరణంలాంటివి. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల వల్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుంది, పట్టణాలు. గ్రామాల మధ్య అనుసంధానం పెరుగుతుంది.. ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. అయితే.. ఈ అభివృద్ధి ప్రక్రియలో తమ ఆస్తులు కోల్పోతున్న వారికి ప్రభుత్వం సకాలంలో న్యాయమైన నష్టపరిహారం అందించడం చాలా ముఖ్యం. వేములవాడలో ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను ఇతర జిల్లాలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. భూములు కోల్పోయిన వారికి సరైన పునరావాసం కల్పించడం.. వారి జీవనోపాధికి భరోసా ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత.

రోడ్ల విస్తరణ వల్ల కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి.. ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.. రహదారి భద్రత మెరుగుపడుతుంది, వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతాయి.. ఆ ప్రాంతాల అభివృద్ధికి ఇది దోహదం చేస్తుంది. భూములు కోల్పోతున్న వారికి నష్టం జరగకుండా, వారికి న్యాయమైన పరిహారం.. అవసరమైన సహాయం అందించడం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

## స్ఫూర్తి కుటుంబం అద్భుత అవకాశం..

**యువతకు ఉచితంగా పవర్ బీఐ కోర్సు, దరఖాస్తు చేస్కోండి**

**తెలంగాణ:** ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశీస్సులతో, స్ఫూర్తి కుటుంబం తెలుగు రాష్ట్రాల యువత కోసం ఉచిత పవర్ బీఐ కోర్సును ఆన్‌లైన్‌లో అందిస్తోంది. ఆసక్తి గల అభ్యర్థులు డేటా అనాలిసిస్, విజువలైజేషన్‌ను ఇంటి నుంచే నేర్చుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్లు మే 8 నుండి 10 వరకు జరుగుతాయి, కోర్సు మే 11 నుండి ప్రతి ఆదివారం ఉదయం 6 నుండి 8 గంటల వరకు జరుగుతుంది.



**ఆన్‌లైన్ ద్వారా పవర్ బీఐ కోర్సును ఉచితంగా అందిస్తోంది. ఇంటి నుంచే డేటా అనాలిసిస్, విజువలైజేషన్‌ను నేర్చుకునే అవకాశాన్ని స్ఫూర్తి కుటుంబం కల్పిస్తోంది. తెలుగు రాష్ట్రాలలో ఆసక్తి ఉన్నవారు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.**

ఆధ్యాత్మిక విశ్వ గురువు, ది సైంటిఫిక్ సెయింట్, పూర్ణ గురువులు శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి దివ్య ఆశీస్సులతో.. స్ఫూర్తి కుటుంబం తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్ఫూర్తి కుటుంబం ఈ వేసవి కాలంలో యువత కోసం మరో అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.. ఆన్‌లైన్ ద్వారా పవర్ బీఐ కోర్సును ఉచితంగా అందిస్తోంది. ఇంటి నుంచే డేటా అనాలిసిస్, విజువలైజేషన్‌ను నేర్చుకునే అవకాశాన్ని స్ఫూర్తి కుటుంబం కల్పిస్తోంది. తెలుగు రాష్ట్రాలలో ఆసక్తి ఉన్నవారు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ నెల 11వ తేదీ నుంచి ఈ కోర్సు ప్రారంభమవుతుంది.. ప్రతి ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తారు. ఈ కోర్సు కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి వెంటనే ఆన్‌లైన్ లింక్ కేటాయిస్తారు.

## సమ్మెకు సిద్ధమైన మున్సిపల్ ఉద్యోగులు..

**ఏపీ:** మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు నోటీసులు ఇచ్చారు. కనీస వేతనం రూ.26 వేలు సహా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు మంగళవారం పురపాలక శాఖ అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మరోవైపు గతేడాది కూడా ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. అయితే మంత్రులతో జరిపిన చర్చలు సఫలం కావటంతో అప్పట్లో సమ్మె విరమించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20వ తేదీ నుంచి ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టనున్నారు. ఇప్పటికే అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మంగళవారం మున్సిపల్ శాఖ అదనపు డైరెక్టర్ మురళీకృష్ణ గౌడ్‌కు మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు సమ్మె నోటీసులు ఇచ్చారు. కనీస వేతనాన్ని రూ. 26 వేలకు పెంచడంతో పాటుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనంగా 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్



చేశారు. అలాగే మున్సిపల్ శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు ప్రకటించారు.

మరోవైపు 2024లోనూ ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులు సమ్మె చేశారు. సమాన పనికి సమాన వేతనం సహా పలు డిమాండ్లను పరిష్కరించాలంటూ అప్పట్లో సమ్మె బాట పట్టారు. అనంతరం ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావటంతో సమ్మె విరమించారు. కార్మికుల కొన్ని డిమాండ్లను పరిష్కరించేందుకు అప్పటి వైసీపీ సర్కారు అంగీకరించింది. రూ.15వేల జీతంతో పాటుగా హెల్త్ అలవెన్స్ రూ.6 వేలు కలిపి 21 వేలు ఇచ్చేందుకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది.

అలాగే జీతం పెంపుదల సమయంలో కనీస వేతనాన్ని 21 వేలుగా పరిగణిస్తామని హామీ ఇచ్చింది. ఇక సమ్మెకాలంలో జీతం, కేసుల ఉపసంహరణకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది. అలాగే మున్సిపల్ కార్మికులు ప్రమాదవశాత్తూ చనిపోతే అందించే పరిహారం మొత్తాన్ని కూడా రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలు పెంచుతామని హామీ ఇస్తారు. దీంతో అప్పట్లో మున్సిపల్ కార్మికులు సమ్మెను విరమించుకున్నారు. అయితే తాజాగా మరోసారి మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వటం ప్రాధాన్యం సంతరించుకుంది. కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలనే డిమాండ్‌తో పాటుగా పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం నోటీసులు ఇచ్చింది. మరోవైపు మున్సిపల్ కార్మికులతో చర్చలు జరిపే ఆలోచనలో పురపాలక శాఖ అధికారులు ఉన్నారు. సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

## తిరుమల పవిత్రతను కాపాడేలా..

**తిరుమల:** తిరుమల శ్రీవారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివస్తుంటారు. తిరుమల పవిత్రతను కాపాడుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవారు నెలవైన ఏడుకొండలకు ఆనుకొని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకూడదని నిర్ణయించింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన బుధవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏడుకొండలకు ఆనుకుని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించకూడదని టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయించింది. మరోవైపు తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలోని సర్వే నెం.604లో ఉన్న ఏపీ టూరిజం అథారిటీకి చెందిన 24.68 ఎకరాల భూమిని టీటీడీకి బదలాయించాలని గతంలో నిర్ణయం తీసుకున్నారు. అయితే ఆ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ సర్వే నెం.588-ఏ లోని తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన 24.68 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏ బదలాయించేందుకు టీటీడీ బోర్డు ఆమోదం తెలిపింది. అలాగే తిరుపతి రూరల్ మండలంలోని సర్వే నెం.604లో ఏపీటీఏకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టీటీడీకి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ మండలంలోని సర్వే నెంబర్ 588-ఏ లోని టీటీడీకి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీటీడీ కోరింది.

**తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ**

మరోవైపు తిరుమలలో భక్తుల రద్దీ తగ్గింది. మంగళవారం రోజున తిరుమల శ్రీవారి సర్వదర్శనం కోసం ఆరు గంటలు సమయం పట్టింది. మంగళవారం 69,214 మంది భక్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. 26,599 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కానుకల ద్వారా శ్రీవారి హుండీకి మంగళవారం రూ. 3.27 కోట్ల ఆదాయం వచ్చినట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు వేసవి సెలవులు, వీకెండ్ కావటంతో గత రెండు మూడు రోజులుగా తిరుమల శ్రీవారి దర్శనానికి అధిక సమయం పట్టిన సంగతి తెలిసిందే. ఇక వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకుని తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాల విషయంలోనూ మే నుంచి టీటీడీ మార్పులు చేసిన సంగతి తెలిసిందే.

# హైకోర్టులో ఏబీ వెంకటేశ్వరరావుకు భారీ ఊరట..

**ఏపీ:** రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో ఊరట లభించింది. నిఘా పరికరాల కొనుగోలు కేసులో ఏసీబీ నమోదు చేసిన కేసును, ఛార్జ్ షీట్‌ను హైకోర్టు కొట్టివేసింది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆయనపై కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టివేయాలని వెంకటేశ్వరరావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు విచారణ జరిపిన కోర్టు తీర్పును వెల్లడించింది.

ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో భారీ ఊరట దక్కింది. గతంలో ఆయనపై నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంలో ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు, ఏసీబీ కోర్టులో వేసిన ఛార్జ్ షీట్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఇప్పటికే ఈ కేసులో విజయవాడ ఏసీబీ కోర్టులో జరుగుతున్న విచారణను కూడా హైకోర్టు నిలిపివేసింది. గత ప్రభుత్వం నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంపై కేసు నమోదు చేసి.. ఏబీ వెంకటేశ్వరరావును సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఆయన హైకోర్టు, సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

2014-2019లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. ఏబీ వెంకటేశ్వరరావు ఇంటిలిజెన్స్ చీఫ్‌గా

### జగన్ హయాంలో కేసుపై కీలక ఆదేశాలు

ఉన్నారు. అయితే ఆ సమయంలో భద్రతా పరికరాల కొనుగోలు టెండర్ వ్యవహారంలో అక్రమాలు జరిగాయని గత ప్రభుత్వ హయాంలో 2021 మార్చిలో ఏసీబీ ఆయనపై కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలని వెంకటేశ్వరరావు 2022లో ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. భద్రతా పరికరాల కొనుగోలు ప్రక్రియను అప్పటి డీజీపీ ప్రారంభించారని.. కొనుగోలు కమిటీ, సాంకేతిక కమిటీలను కూడా డీజీపీనే ఏర్పాటు చేశారని కోర్టులో విచారణ సందర్భంగా వెంకటేశ్వరరావు తరఫు లాయర్ సీనియర్ వాదనలు వినిపించారు.

పిటిషనర్ ఏబీ వెంకటేశ్వరరావు ఆయా కమిటీల్లో సీనియర్ అధికారుల పేర్లను మాత్రమే సూచించారని.. కమిటీల నిర్ణయాలను ప్రభావితం చేశారనడానికి ఎలాంటి ఆధారాలు లేవు అన్నారు. భద్రతా పరికరాల కొనుగోలుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని.. అలాంటప్పుడు అనుచిత లబ్ధి పొందారన్న ప్రశ్నే ఉత్పన్నం కాదని కోర్టుకు వివరించారు. టెండర్ కార్యకలాపాల సేవలు అందించినందుకు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్



ఇండియా లిమిటెడ్ (ఎస్‌టీసీఐఎల్)కు ప్రభుత్వం చెల్లించిన రూ.10 లక్షలను కూడా ఆ సంస్థ వెనక్కి ఇచ్చిందని కోర్టుకు తెలిపారు. టెండర్ కోసం ఖర్చు చేసిన ప్రతి పైసాను రాబట్టారని.. చివరికి ఆ టెండర్‌ను అప్పటి డీజీపీ రద్దు చేశారన్నారు.

ఇజ్రాయెల్ సంస్థకు వెంకటేశ్వరరావు కుమారుడికి చెందిన ఆకాశం అడ్వాన్స్‌డ్ సిస్టమ్ లిమిటెడ్ సంస్థ అనుబంధంగా పనిచేస్తోందన్న ఏసీబీ ఆరోపణలు సరికాదన్నారు. తెలంగాణ, ఏపీల్లో తమకు ఎలాంటి అనుబంధ సంస్థలు లేవని ఇజ్రాయెల్ కంపెనీ స్పష్టం చేసిందని కోర్టుకు తెలిపారు. కాబట్టి వెంకటేశ్వరరావు కుమారుడి సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణ సరికాదన్నారు. వెంకటేశ్వరరావు చర్యల వల్ల ప్రభుత్వ ఆస్తికి ఎలాంటి నష్టం జరగలేదని.. కాబట్టి ఆయనపై నేరపూరిత దుష్ప్రవర్తన కింద కేసు నమోదు చేయడం సరికాదన్నారు. ఈ కేసు విషయంలో ఎవరితో కలిసి పిటిషనర్ నేరపూర్వక కుట్ర చేశారో ఏసీబీ వెల్లడించలేకపోయిందని.. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకొని ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్‌ను కొట్టేయాలని కోరారు. అలాగే ఏసీబీ తరఫు లాయర్ కూడా వాదనలు వినిపించగా.. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తీర్పును వెల్లడించింది.

# కొత్తగా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్..

**విజయవాడ:** మెట్రో రైలు ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించిన డీపీఆర్ కోసం సలహా సంస్థల నుంచి దరఖాస్తులు కోరింది. గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఈ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుందని భావిస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి మరో ముందడుగు వేసింది. చెన్నై-కోల్‌కతా నేషనల్ హైవే 16పై రద్దీగా ఉండే ప్రాంతంలో.. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ మేరకు డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు సంబంధించి డీపీఆర్ తయారు చేయడానికి ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ సలహా సంస్థల నుంచి కోరింది. నేషనల్ అథారిటీ ఆఫ్ ఇండియాతో కలిసి ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించనుంది. ఈ నెల 14 వరకు బిడ్లు దాఖలు చేయడానికి గడువు ఇచ్చారు.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లు తెరుస్తారు. మెట్రో రైలు ప్రాజెక్టు కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి కూడా టెండర్ పిలిచారు.

విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో 38.40 కి.మీ మేర మెట్రో రైలు మార్గాన్ని నిర్మించనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రం ఆమోదం కోసం పంపించారు. మొదటి కారిడార్ గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు, రెండవ కారిడార్ పెనమలూరు నుండి పీఎన్‌బీఎస్ వరకు నిర్మిస్తారు. ఈ మేరకు విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి జాతీయ రహదారుల సంస్థ మహానాడు కూడలి నుంచి నిడమానూరు వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మించాలని ఆలోచన చేస్తోంది. ఇదే మార్గంలో రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు మెట్రో రైలు కూడా వెళ్లనుంది. అయితే దీని కోసం రెండు వేర్వేరు బ్రిడ్జిలు నిర్మిస్తే ఎక్కువ ఖర్చు అవుతుందని.. ఉమ్మడిగా 4.7 కి.మీ పొడవునా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. అప్పుడు పైన మెట్రో రైలుకు, కింద వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు ఉండవు అంటున్నారు.

ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి అయ్యే ఖర్చును భరిస్తాయి. ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ డీపీఆర్ తయారీ కోసం బిడ్లను ఆహ్వానించారు.. ఈమేరకు ఎంపికైన సలహా సంస్థ డీపీఆర్ తయారు చేస్తుంది. కార్యకలాపాల కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి టెండర్ పిలిచారు. ఎంపికైన సలహా సంస్థ నాలుగేళ్ల పాటు సేవలు అందిస్తుంది.. దీని కోసం రూ.205 కోట్లతో బిడ్లు పిలిచారు. ఈ నెల 16వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేయడానికి అవకాశం ఉంది.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లను తెరుస్తారు.. ప్రీబిడ్ సమావేశాన్ని 12న నిర్వహిస్తారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పనుల్ని వేగవంతం చేసింది. ఇటు విశాఖ పట్నం మెట్రో రైలు ప్రాజెక్టు పనుల్ని వేగవంతం చేశారు.. బిడ్ల వరకు ముందడుగు పడింది.

## ఎన్ని యుద్ధాలు చేసినా నా కొడుకును తెచ్చివ్వలేరుగా..



**ఏపీ:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ బదులు తీర్చుకుంది. ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టించేలా విరుచుకుపడింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మంగళవారం అర్ధరాత్రి దాడులు చేసింది. భారతదేశం తీసుకున్న చర్యకు అంతర్జాతీయ సమాజం నుంచి కూడా మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన నెల్లూరు జిల్లా కావలి వాసి మధుసూదన్ కుటుంబసభ్యులు ఆపరేషన్ సిందూర్ మీద స్పందించారు. ఉగ్రవాదులు అనే వారు లేకుండా చేయాలని కోరారు.

ఆపరేషన్ సిందూర్.. పాక్ ఉగ్రమూకల వెన్నులో వణుకు పుట్టించేలా.. భారతదేశ సైనికుల ధైర్యసాహసాలను, సత్తాను ప్రపంచానికి చాటిన తరుణం. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ గడ్డ మీదకు ప్రవేశించి.. అక్కడున్న ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన సైనికుల సాహసాన్ని, ధైర్యాన్ని యావత్ భారతావని వేన్నోళ్లా కొనియాడుతోంది. కశ్మీర్ అందాలను చూడటానికి వెళ్లిన అమాయక పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రమూకలకు సరైన సమాధానం చెప్పిందని అభినందిస్తోంది. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలు కూడా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడిలో ఏపీకి చెందిన వ్యక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. అందులో నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్ కూడా ఉన్నారు.

ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం ప్రతీకార చర్యలపై మధుసూదన్ కుటుంబ సభ్యులు స్పందించారు. ఈ చర్యను స్వాగతించిన మధుసూదన్ కుటుంబసభ్యులు.. ఉగ్రవాదుల చేతిలో మరో ప్రాణం పోకుండా.. ఉగ్రవాదులు అనేవారు లేకుండా గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. ఎన్ని యుద్ధాలు చేసినా పోయిన తన కొడుకును తిరిగి తెచ్చివ్వలేరంటూ మధుసూదన్ తల్లి పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. తనలా మరో తల్లి కడుపు కోతకు గురికాకుండా ఉగ్రవాదులను అంతం చేయాలని కోరుకున్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న అన్నను కోల్పోయామని మధుసూదన్ సోదరి విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ తమ కుటుంబానికి ఊరట కలిగిస్తోందని అన్నారు. అమాయక పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్‌రావు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసేవారు. వేసవి సెలవులు కావటంతో కశ్మీర్ అందాలను చూద్దామని పహల్గాం వెళ్లారు. అయితే అనుకోకుండా జరిగిన ఉగ్ర దాడిలో మధుసూదన్ ప్రాణాలు కోల్పోయారు. కావలిలోని కుమ్మరవీధిలో మధుసూదన్ తల్లిదండ్రులు తిరుపాల్, పద్మావతి నివాసముంటున్నారు. మధుసూదన్12 ఏళ్ల క్రితమే బెంగళూరులో స్థిరపడ్డారు. మరోవైపు మధుసూదన్‌తో పాటుగా విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి కూడా పహల్గాం ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయారు.

# ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి బిగ్ షాక్..

**ఆంధ్రప్రదేశ్:** సీనియస్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సంబంధించి.. హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు పూర్తిగా పక్కన పెట్టింది. మూడు నెలల్లో మరోసారి విచారణ జరపాలని.. హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ఈ విచారణ చేయాలని ఆదేశించింది. 2022లో హైకోర్టు శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేయగా.. ఆ డిశ్చార్జ్ పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నిందితులకు సీబీఐ కోర్టు మంగళవారం శిక్ష విధించింది. గాలి జనార్దనరెడ్డితో పాటు బి.వి.శ్రీనివాసరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధించారు. రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా వేశారు. ఈ మేరకు కోర్టు ప్రధాన నిందితులకు శిక్ష ఖరారు చేసింది. గాలి జనార్దనరెడ్డితో సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. రాజగోపాల్ ప్రభుత్వ ఉద్యోగి కావడంతో అదనంగా శిక్ష పడింది. ఆయనకు అదనంగా 4 ఏళ్లు జైలు, రూ.2 వేలు జరిమానా విధించారు. జరిమానా కట్టకపోతే ఆరు నెలలు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని కోర్టు తెలిపింది. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు రూ.2 లక్షల జరిమానా విధించారు. అన్ని శిక్షలు ఒకేసారి అమలవుతాయని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ఇదివరకే జైలులో గడిపిన కాలాన్ని శిక్ష నుండి తగ్గిస్తారు.

కర్ణాటక, అనంతపురం సరిహద్దుల్లో ఐరన్ ఓర్‌ను ఇష్టం వచ్చినట్లుగా తవ్వేసి ఎగుమతి చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర సరిహద్దులను కూడా చెరిపేశారని సీబీఐ కేసులు నమోదు చేసింది. 2009లో సీబీఐ ఈ వ్యవహారంలో విచారణ చేపట్టగా.. అప్పటి సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ గాలి జనార్దన్ రెడ్డిని బళ్లారి నుంచి అరెస్టు చేసి తీసుకువచ్చారు. దాదాపు రెండేళ్లకుపైగా జైల్లో ఉన్న తర్వాత గాలి జనార్దన్ రెడ్డికి బెయిల్ వచ్చింది. గనుల దోపిడీ జరిగిన సమయంలో మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి ఈ కేసు నుంచి బయటపడ్డారు. ఆమెను నిర్దోషిగా ప్రకటిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. అలాగే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కృపానందంను కూడా నిర్దోషిగా విడుదల చేసింది. మరో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని గతంలోనే హైకోర్టు డిశ్చార్జ్ చేసింది. తాజాగా సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పును తోసిపుచ్చింది. గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి 95 హెక్టార్ల ఇనుప ఖనిజం గనులను లీజుకు కేటాయిస్తూ 2007 జూన్ 18న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇనుప ఖనిజం తవ్వకాలు, రవాణా, అమ్మకాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై 2009 డిసెంబరు 7న ఐపీసీ, అవినీతి నిరోధక చట్టం, అటవీ, గనులు-ఖనిజాల చట్టాల కింద సీబీఐ కేసు నమోదు చేసింది. లీజుల కేటాయింపులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాస్ రెడ్డికి అప్పటి గనుల శాఖ



మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి, పరిశ్రమల శాఖ కార్యదర్శులుగా చేసిన కృపానందం, శ్రీలక్ష్మి, డైరెక్టర్ రాజగోపాల్, లింగారెడ్డి సహకరించినట్లు సీబీఐ ఆరోపించింది.

ఈ కేసులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, శ్రీలక్ష్మి, రాజగోపాల్, అలీఖాన్‌ను సీబీఐ అరెస్టు చేసింది. సుమారు రెండేళ్ల దర్యాప్తు తర్వాత 2011 డిసెంబరులో సీబీఐ మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆ తర్వాత 2012 మార్చిలో శ్రీలక్ష్మిపై, 2013లో అలీఖాన్‌పై అనుబంధ ఛార్జిషీట్లు దాఖలు చేసింది. సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని మొదటి ఛార్జిషీట్‌లో సాక్షులుగా పేర్కొన్న సీబీఐ, ఆ తర్వాత వారిద్దరూ నిందితులేనని తేల్చి 2014లో ఏప్రిల్‌లో తుది ఛార్జిషీట్ వేసింది. ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిపై కేసును 2022లో తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సీబీఐ వేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. తాజాగా కోర్టు హైకోర్టు తీర్పును పక్కన పెట్టింది.

# 5వేల కోట్లతో భారీ పెట్టుబడి..

**ఆంధ్రప్రదేశ్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిస్తూ, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో గృహోపకరణాల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేయనుంది, దీనికి మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. ఈ పరిశ్రమ ద్వారా రూ.5,001 కోట్ల పెట్టుబడులు, రెండు వేల ఉద్యోగాలు లభించనున్నాయి. రాయలసీమను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షిస్తుండగా.. ప్రముఖ కంపెనీలు ఏపీకి తరలివస్తున్నాయి. ఇప్పటికే పలు సంస్థలు రాష్ట్రంలో అడుగుపెట్టగా, కొత్తగా మరికొన్ని రాబోతున్నాయి. తాజాగా ఏపీలో ప్రముఖ సంస్థ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ గృహోపకరణాల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో మంత్రి లోకేష్ ఈ నెల 8న భూమిపూజ చేస్తారు. ఈ పరిశ్రమ ద్వారా ఆరేళ్లలో రూ.5,001 కోట్ల పెట్టుబడులు రానున్నాయి.. రెండు వేల మందికి ఉపాధి లభిస్తుంది.

> తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో మంత్రి లోకేష్ ఈ నెల 8న భూమిపూజ చేస్తారు. ఈ పరిశ్రమ ద్వారా ఆరేళ్లలో రూ.5,001 కోట్ల పెట్టుబడులు రానున్నాయి.. రెండు వేల మందికి ఉపాధి లభిస్తుంది.
>
> రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కీలక ముందడుగు పడింది. ఎల్‌జీ కంపెనీ ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు, ఏసీలతో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేయనుంది. అలాగే రూ.839 కోట్లతో మరో ఐదు అనుబంధ యూనిట్లు కూడా రాబోతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కీలక ముందడుగు పడింది. ఎల్‌జీ కంపెనీ ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు, ఏసీలతో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేయనుంది. అలాగే రూ.839 కోట్లతో మరో ఐదు అనుబంధ యూనిట్లు కూడా రాబోతున్నాయి. ఇప్పటికే శ్రీసిటీలో పలు కంపెనీలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. తాజాగా ఎల్‌జీ కూడా ఆ జాబితాలో చేరబోతోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించేందుకు స్నేహపూర్వక విధానాలను అమలు చేస్తోంది. రాయలసీమను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అమలు చేస్తోంది.

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే దాదాపు రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు, కొన్ని కంపెనీలు వచ్చాయని.. దీని ద్వారా 5,00,000 ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. ఇప్పటికే టీసీఎస్, ఎన్‌టీపీసీ, టాటా పవర్, రిలయన్స్ సీబీజీ ప్లాంట్లు రాష్ట్రానికి వచ్చాయి. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.65,000 కోట్ల పెట్టుబడితో 500 యూనిట్లు ఏర్పాటు చేయబోతోంది. ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం ఆర్సెలార్ మిత్తల్, బీపీసీఎల్, ఎన్‌టీపీసీ, టాటా పవర్, రిలయన్స్ సీబీజీ వంటి పెద్ద కంపెనీలు కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. అలాగే ప్రభుత్వం ఐటీ కంపెనీలను కూడా రాష్ట్రానికి తీసుకొచ్చే పనిలో ఉంది. ఇప్పటికే టీసీఎస్ విశాఖపట్నం వచ్చేందుకు సిద్ధమైంది. ఇటీవల భూములు కూడా కేటాయించారు.. మరికొన్ని ఐటీ కంపెనీలు కూడా ఏపీ ప్రభుత్వంతో చర్యలు జరుపుతున్నాయి.

# గుడ్ న్యూస్ చెప్పిన వరుణ్ లావణ్య



మెగా ఇంట్లో మళ్లీ ఆనందం వెల్లివిరేసే సమయం ఆసన్నమైంది. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతోన్నారు. లావణ్య త్రిపాఠి, వరుణ్ తాజాగా గుడ్ న్యూస్‌ను షేర్ చేశారు. వీరిద్దరికీ రెండేళ్ల క్రితం పెళ్లి అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఎవరి ప్రాజెక్టులతో వారు బిజీగా ఉన్నారు. మరి లావణ్య ఇలా గుడ్ న్యూస్ ప్రకటించడంతో అభిమానులు సంతోషంలో మునిగి తేలుతున్నారు. మెగా ఫ్యామిలీ నుంచి కూడా విషెస్ వెల్లువెత్తుతున్నాయి.

మెగా ఫ్యామిలీలో మళ్లీ ఆనందం వెల్లువెత్తబోతోంది. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతోన్నారు. లావణ్య త్రిపాఠి, వరుణ్ తేజ్ తాజాగా ఓ గుడ్ న్యూస్ చేశారు. ఇక తాను ప్రెగ్నెంట్ అంటూ లావణ్య త్రిపాఠి షేర్ చేసిన పోస్టుకి సెలెబ్రిటీలు స్పందిస్తున్నారు. అల్లు స్నేహా రెడ్డి, రీతా వర్మ, బెల్లంకొండ శ్రీనివాస్, రకుల్ ప్రీత్ ఇలా అందరూ కంగ్రాట్స్ చెబుతున్నారు. లావణ్య, వరుణ్ తేజ్‌లకు 2023లో వివాహం జరిగిన సంగతి తెలిసిందే.

గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఈ విషయం మీద వార్తలు వస్తూనే ఉన్నాయి. గుడ్ న్యూస్ చెప్పబోతోన్న లావణ్య త్రిపాఠి, తండ్రి కాబోతోన్న వరుణ్ తేజ్ అంటూ వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇక ఇప్పుడు ఈ జంట ఇలా ఈ గుడ్ న్యూస్‌ను అధికారికంగా ప్రకటించేసింది. ఇక మెగా ఫ్యామిలీలోకి మరో బిడ్డ రాబోతోంది. నాగబాబు తాత కాబోతోన్నాడు. ఈ గుడ్ న్యూస్ మీద టాలీవుడ్ సెలెబ్రిటీలంతా రియాక్ట్ అవుతున్నారు. సమంత, సుధీర్ బాబు, సుశాంత్, డింపుల్ హయతి వంటి వారంతా కూడా రియాక్ట్ అవుతున్నారు. అంతా కంగ్రాట్స్ అని కామెంట్లు పెడుతున్నారు. ఇక మెగా ఫ్యామిలీ ఇంట్లో మళ్లీ కేరింతలు వినిపించే సమయం అతి దగ్గర్లో ఉంది. క్లీంకారతో ఆడుకునేందుకు ఓ చిట్టి తమ్ముడో, చెల్లో రాబోతోందన్న మాట.

వరుణ్ తేజ్ పెళ్లి తరువాత చేసిన సినిమా వర్కౌట్ కాలేదు. మట్కా వచ్చి దారుణంగా దెబ్బ తిన్నాడు. రూట్స్ అంటూ మాట్లాడి బన్నీ ఫ్యాన్స్ చేతిలో బుక్కయ్యాడు. వరుణ్ తేజ్ ఇప్పుడు ఓ హిట్టు కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అసలు వరుణ్ తేజ్ ఖాతాలో హిట్టు పడి చాలా కాలమే అవుతోంది. ఇక లావణ్య త్రిపాఠి అయితే ఇప్పుడు సినిమాలు చేసే పరిస్థితి లేదు. మరి ఆమె ఆల్రెడీ సతీ లీలావతి అనే ఓ మూవీని చేస్తోంది. ఆ చిత్రానికి సంబంధించిన షూటింగ్ చాలా వేగంగానే జరుగుతూ వచ్చింది. మరి ఇప్పుడు ఈ ప్రాజెక్ట్‌ను లావణ్య మధ్యలో వదిలేస్తుందా? లేదంటే ఆల్రెడీ షూటింగ్ ఫినిష్ అయిందా? అన్నది తెలియాల్సి ఉంది. మిస్టర్, ఘాజీ అంటూ వరుసగా చిత్రాలు చేసిన తరువాత వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం చివరకు ప్రేమగా మారి.. పెళ్లి వరకు దారి తీసిన సంగతి తెలిసిందే.

# తిరిగి వచ్చిన మ్యాన్ ఆఫ్ మాసెస్



ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కాంబోలో పవర్ ఫుల్ మాస్ ఎంటర్టైనర్ రాబోతోన్న సంగతి తెలిసిందే. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో ఈ ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ ఉంటుందని సమాచారం. ఇప్పటికే షూటింగ్‌ను స్టార్ట్ చేశాడు ప్రశాంత్ నీల్. రీసెంట్ గానే ఎన్టీఆర్ సెట్స్‌లోకి జాయిన్ అయిన సంగతి తెలిసిందే. ఈ మూవీకి కోసం ఎన్టీఆర్ తన లుక్ పూర్తిగా మార్చుకున్న సంగతి తెలిసిందే. పూర్తిగా బక్క చిక్కినట్టుగా స్లిమ్ లుక్‌లోకి మారిపోయాడు. ఇక ఎన్టీఆర్ ఇప్పుడు ఫస్ట్ షెడ్యూల్‌ను ఫినిష్ చేసుకున్నాడని సమాచారం. దీంతో వెంటనే హైదరాబాద్‌కు ఎన్టీఆర్ వచ్చేశాడు. ఎయిర్ పోర్టులో ఎన్టీఆర్ ఇలా కనిపించడంతో అలా కెమెరాలు క్లిక్‌మనిపించాయి.. ఆ ఫోటోలు వెంటనే నెట్టింట్లో వైరల్ కాసాగాయి. ఇక ఈ సమ్మర్‌లో ఫ్యామిలీతోనే ఎన్టీఆర్ ఉండబోతోన్నాడని టాక్.

లఎన్టీఆర్ అసలే దేవర తరువాత చాలా టైం తీసుకున్నాడు. కాస్త నిదానంగానే సినిమాల్ని మొదలు పెట్టాడు. దేవరకు మిక్స్ టాక్ వచ్చినా కూడా కలెక్షన్లలో మాత్రం అదరగొట్టేసింది. 500 కోట్ల క్లబ్బులో దేవర జాయిన్ అయిన సంగతి తెలిసిందే. ఇక దేవర మూవీ తరువాత ఎన్టీఆర్ కాస్త గ్యాప్ తీసుకున్నాడు. అంత లోపు ప్రశాంత్ నీల్ ప్రీ ప్రొడక్షన్ పనుల్ని చూసుకున్నాడు. ఆ గ్యాప్‌లోనే దేవర జపాన్ ప్రమోషన్స్‌ను ఎన్టీఆర్ చేసుకుని వచ్చాడు.దేవర ప్రమోషన్స్‌లో బయటకు రాని ఎన్టీఆర్.. మ్యాడ్ 2, అర్జున్ సన్ ఆఫ్ వైజయంతీ కోసం బయటకు వచ్చాడు. ఇక మ్యాడ్ 2 ఈవెంట్లో ఎన్టీఆర్ మాట్లాడిన మాటలు, ఇచ్చిన స్పీచులు ఎంతగానో వైరల్ అయ్యాయి. అప్పటి వరకు దేవర 2 మీద చాలా మందికి అనుమానాలు ఉండేవి. దేవర 2 కచ్చితంగా వస్తుందని ఎన్టీఆర్ బల్లగుద్ది మరీ చెప్పాడు. అయితే ఇప్పుడు మాత్రం వార్ 2, ప్రశాంత్ నీల్ ప్రాజెక్టుల్ని ఫినిష్ చేయాల్సి ఉందని అన్నాడు.

ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ తరువాత నెల్సన్‌తో ప్రాజెక్ట్ ఉంటుందని తెలుస్తోంది. ఇవన్నీ పూర్తి అయిన తరువాతే కొరటాల శివతో దేవర 2 మూవీని ఎన్టీఆర్ చేస్తాడు. ఇక ఈ ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ చిత్రానికి సంబంధించిన ఇతర క్యాస్టింగ్ వివరాలు అయితే బయటకు రావడం లేదు. హీరోయిన్, విలన్, ఇతర తారాగణం వంటి వాటిపై చిత్రయూనిట్ ఇంత వరకు అధికారికంగా ప్రకటనలు చేయడం లేదు. రవి బస్రూర్ మాత్రం ఇప్పటికే ఈ ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ గురించి హైప్ ఎక్కించేశాడు. ఈ చిత్రానికి డ్రాగన్ అనే టైటిల్ పరిశీలనలో ఉందని అందరికీ తెలిసిందే. మరి ఆ విషయాన్ని కూడా టీం ఇంకా కన్ఫామ్ చేయడం లేదు. చూస్తుంటే తారక్ బర్త్ డే (మే 20) సందర్భంగా చాలానే సర్ ప్రైజ్‌లు ఉండేలా కనిపిస్తోంది. వార్ 2, నీల్ ప్రాజెక్ట్ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్లు వస్తాయేమో చూడాలి.

# విజయ్‌కి వీరమల్లు టెన్షన్!



సరైన హిట్ లేని రౌడీ స్టార్ విజయ్ దేవరకొండకి 'కింగ్‌డమ్' మూవీ చాలా కీలకంగా మారింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి డైరెక్టర్. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ సినిమా మే 30న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే మూవీ ప్రమోషన్లు జోరందుకున్నాయి. అయితే ఇప్పుడు ఈ సినిమాని పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమా టెన్షన్ పడుతోంది. ఎందుకంటే ఆరోజే 'వీరమల్లు ' కూడా రిలీజ్ కానుందని టాక్ వినిపిస్తోంది. దీంతో 'కింగ్?డమ్' చిత్ర బృందం, విజయ్ ఫ్యాన్స్ డైలమాలో పడ్డారు. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్లో బిగ్గెస్ట్ పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతోంది 'హరిహర వీరమల్లు'. మార్చిలోనే రిలీజ్ కావాల్సిన ఈ సినిమాని 'మే 9'న విడుదల చేయనున్నట్లు గత నెలలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో తమ 'కింగ్‌డమ్' మూవీని మే 30న తీసుకొస్తున్నట్లు నిర్మాత నాగవంశీ ప్రకటించారు. అయితే పవన్ కళ్యాణ్ షూట్ పెండింగ్ ఉండటం, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తికాకపోవడంతో 'హరిహర వీరమల్లు' రిలీజ్‌పై మేకర్స్ ఎటూ తేల్చుకోలేకపోయారు. మే 9కి ఇంకా మూడు రోజులే ఉండటంతో ఈ మూవీ రిలీజ్ కష్టం అన్నది ఫిక్స్ అయిపోయింది. తాజాగా పవన్ కళ్యాణ్ తాజాగా సెట్‌లోకి అడుగుపెట్టడంతో 'వీరమల్లు' మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చింది.

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో వస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా విడుదల తేదీని దృష్టిలో ఉంచుకుని, విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' చిత్రం వాయిదా పడే అవకాశం ఉందని టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ నెల 30న విడుదల కావాల్సిన కింగ్‌డమ్.. అదే సమయానికి హరిహర వీరమల్లు రిలీజ్ అవుతుందన్న వార్తలతో బరిలోకి దిగడంపై ఆలోచనలో పడినట్లు సమాచారం. దీనిపై మేకర్స్ నుంచి కొంతకాలంగా

# సీన్‌లోకి సాయి కుమార్.. నిజమేనంటూ కృష్ణవంశీ క్లారిటీ





క్రియేటివ్ డైరెక్టర్‌గా పేరొందిన కృష్ణవంశీ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. గులాబీ, నిన్నే పెళ్లాడతా, మురారి, ఖడ్గం, అంతఃపురం, చందమామ, శ్రీఆంజనేయం, రాఖీ, సింధూరం వంటి సినిమాలు ఆయనలోని క్రియేటివీకి నిదర్శనంగా నిలుస్తాయి. ముఖ్యంగా 1998లో వచ్చిన 'అంతఃపురం' సినిమా కృష్ణవంశీ క్రేజ్‌ని పదింతలు చేసింది. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా సృష్టించిన రికార్డులు అన్నీఇన్నీ కావు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై పి. కిరణ్ నిర్మించిన ఈ సినిమాని 2003 లో షారుఖ్ ఖాన్, కరిష్మా కపూర్ ముఖ్య పాత్రల్లో శక్తి: ది పవర్ అనే పేరుతో హిందీలో రీమేక్ ఛేశారు. ప్రకాశ్‌రాజ్, సాయికుమార్, సౌందర్య, జగపతిబాబులకు ఈ మూవీ ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చింది. ఇళయరాజా అందించిన సంగీతం మూవీని మరోస్థాయికి తీసుకెళ్లింది.

తాజాగా ఈ సినిమా క్లిప్పింగ్‌ని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన 'బాలు సామాన్యుడు' అనే ఓ నెటిజన్.. 'అంత:పురం' విశేషాలను పంచుకున్నాడు. అది ఆయన మాటల్లోనే ' అంత:పురం' ఈ సినిమాని డిజిటల్ మిక్సింగ్ చేసి మరలా రిలిజ్ చేయండయ్యా.. మహా ప్రభు.. కొన్నిసార్లు సినిమా ప్రేమికుడైన నాలాంటి వాళ్లు కోపం కట్టలు తెంచుకోని అంటే గింటే వాళ్లనీ వీళ్లనీ కాదు..

మా క్రిష్ణ వంశీ గారినే అనాలి.. ఈ మనిషి తిన్నగా ఉండకుండా.. అమ్మ, నాన్న, అక్క, చెల్లి, తమ్ముడు, బాబాయ్, పిన్ని, బావ, బామ్మర్ది, వదిన, మరదలు ఇలా ఉమ్మడి కుటుంబాలలో ఉండే అన్ని రకాల హ్యూమన్ ఏమోషన్స్‌ని 90ల్లో పుట్టిన నా లాంటి వాళ్ల మెదళ్ళలోకి చొప్పించేసారు. దాంతో ఈ కమర్షియల్ ఫోన్ పే, గులాబ్ జామ్ పే లాంటి పూర్ హ్యూమన్ ఏమోషన్స్ జమానాలో ఇమడలేక, స్వతహాగా వచ్చిన ఏమోషన్స్ కి దూరం కాలేక నరకం చూస్తున్నాం.. ఏమోషనల్ అయిన ప్రతిసారి మిమ్మల్నే తిట్టుకుంటా వంశీ గారు...

మీకో విషయం తెలుసా.. ఈ సినిమాలో సాయికుమార్ గారి పాత్రకి మొదట రోజా ఫేమ్ అరవింద్ స్వామి గారిని సంప్రదిస్తే నో చెప్పారట.. అది నిజమేనా?.. పాకం గారి తేనెలో పడ్డట్లు అద్భుతమైన క్యారక్టర్ మా సాయికుమార్ గారిని వరించింది అనేది ఎంత వరకూ వాస్తవం..? ఈ ప్రశ్నలకు మీరే జవాబు చెప్పాలి' అంటూ కృష్ణవంశీని ట్యాగ్ చేసి అడిగాడు. దానికి స్పందించిన కృష్ణవంశీ 'కరెక్ట్ అండీ' అంటూ దండం పెడుతున్నట్లు సింబల్ యాడ్ చేస్తూ రిప్లయ్ ఇచ్చారు. దీన్ని బట్టి అరవింద స్వామి మంచి రోల్‌ని మిస్ చేసుకున్నాడనే చెప్పాలి. 'అంత:పురం' సినిమాలో ఓ విశేషం ఉంటుంది. ఇందులో సాయికుమార్, సౌందర్య మధ్య సముద్రంలో ఓ రొమాంటిక్ సాంగ్ ఉంటుంది. 'అసలేం గుర్తుకురాదు నా కన్నుల ముందు నువ్వు ఉండగా.. అంటూ సింగర్ చిత్ర ఆలపించిన ఎవర్‌గ్రీన్ సాంగ్‌లో సౌందర్య చీర రంగులు మారుతూ ఉంటుంది. అప్పట్లో ఆ సాంగ్ ప్రేక్షకులకు భలేగా అనిపించింది. ఈ విషయాన్ని ఇటీవల ఓ నెటిజన్ కృష్ణవంశీని అడిగారు. 'ఈ చీర రంగులు మార్చే కాన్సెప్ట్ భలేగా చాలా కొత్తగా ఉంది. ఈ ఐడియా మీకు ఎలా వచ్చింది సార్?' అని నెటిజన్ అడగ్గా... ఇందుకు ఆయన స్పందిస్తూ.. అది తమ క్రియేటివిటీ కాదని, మూవీ రిలీజ్ తర్వాత జెమిని టీవీ ఎడిటర్ దాన్ని అలా ఎడిట్ చేశాడని చెప్పారు.

# వాళ్లు ఏం చెప్తే అది చేస్తా



'రాబిన్‌హుడ్' సినిమాలో ఐటెం సాంగ్‌పై చెలరేగిన వివాదంపై నటి కేతికా శర్మ ఎట్టకేలకు స్పందించింది. నటిగా విభిన్న పాత్రలు చేయాలని తన కోరికని.. అందులో భాగంగానే ఐటెం సాంగ్ చేశానని చెప్పింది. నటనలో గ్లామర్ కూడా ఓ భాగమేనని.. దాన్ని తప్పుగా చూడొద్దని చెప్పింది. కథలో అవకాశం ఉంది కాబట్టే ఐటెం సాంగ్ ఒప్పుకున్నానని... డైరెక్టర్ ఏది చెబితే అది చేయడమే తన పని అని స్పష్టం చేసింది. తాజాగా 'సింగిల్' మూవీ ప్రమోషన్లో పాల్గొన్న కేతికా శర్మ ఆ వివాదం గురించి స్పందించింది.

పూరి జగన్నాథ్ కొడుకు ఆకాష్ పూరీ 'రొమాంటిక్' చిత్రంతో వెండితెరకు పరిచయమైంది ఢిల్లీ బ్యూటీ కేతికా శర్మ. ఆ మూవీలో ఆమెకు గ్లామర్ పరంగా మంచి మార్కులే పడినా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. ఆ తర్వాత నాగశౌర్యతో 'లక్ష్య', వైష్ణవ్ తేజ్‌తో 'రంగ రంగ వైభవంగా', సాయిధరమ్ తేజ్ పక్కన 'బ్రో' మూవీస్‌లో నటించినా ఒక్కటి కూడా హిట్ కాకపోవడంతో అన్‌లక్కీ గర్ల్‌గా మారిపోయింది. టాలీవుడ్‌లో నాలుగేళ్లుగా హిట్టు కోసం దండయాత్ర చేస్తోన్న కేతిక... ఐటెమ్ గర్ల్‌గా మారినా లక్ కలిసిరాలేదు. 'రాబిన్‌హుడ్' మూవీలో'అదిదా సర్‌ప్రైజూ' అంటూ అందచందాలతో రెచ్చిపోయినా ఆ సినిమా డిజాస్టర్ కావడంతో ఆమెను పట్టించుకున్నవారే లేరు. అయితే ఆమె వేసిన హుక్ స్టెప్పులు మాత్రం వివాదాస్పదమయ్యాయి.

ఆ సాంగ్‌లో కేతిక స్టెప్పులు అసభ్యకరంగా ఉన్నాయని డ్యాన్స్ కంపోజ్ చేసి శేఖర్ మాస్టర్, మూవీ యూనిట్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ వివాదాన్ని మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుని మేకర్స్‌కి నోటీసులు జారీచేయడంతో ఆ స్టెప్పుని తొలగించారు. ప్రస్తుతం 'సింగిల్' మూవీ ప్రమోషన్లో ఉన్న కేతికా శర్మని ఆ పాట వివాదం గురించి మీడియా ప్రశ్నించగా సమాధానం ఇచ్చింది. 'స్టెప్పుల సంగతి నాకు తెలీదు. డైరెక్టర్ చెప్పినట్లు చేయడమే నా పని. నేను డైరెక్టర్ల నటిని. షూటింగ్‌లో వాళ్లకి కంప్లీట్‌గా సరెండర్ అయిపోతా. వాళ్లు చెప్పింది చేయడం తప్ప నేను పెద్దగా ఏదీ ఆలోచించను. సినిమా నచ్చితే ప్రేక్షకులు ఎంత ఎంజాయ్ చేస్తారో.. నచ్చకపోతే అంతకంటే ఎక్కువ విమర్శిస్తారని నాకు తెలుసు. ఆ ఐటెం సాంగ్‌కి వచ్చిన మిక్స్‌డ్ రెస్పాన్స్, వివాదం గురించి నాకు కూడా అవగాహన ఉంది. నటిగా విభిన్న పాత్రలు చేయాలని నా కోరిక. ప్రత్యేక గీతాల్లో నటించడం తప్పేమీ కాదు. అది కూడా కథలో భాగమే. గ్లామర్ అనేది తప్పుగా చూడకూడదు. అది కూడా నటనలో ఒక భాగమే. ఆ స్టెప్పుపై నాకు మొదట్లో డౌట్ వచ్చింది కానీ డైరెక్టర్ చెప్పడంతో ఒప్పుకున్నాను' చెప్పుకొచ్చింది కేతికా శర్మ.

# 'రెట్రో' చూసి అభినందించిన రజనీ..



సూర్య రెట్రో మూవీతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అయితే రాబట్టుకోలేకపోయాడు. అటు తమిళం లోనూ ప్రభావం చూపించడం లేదు. తెలుగులో అయితే మరీ దారుణంగా పరిస్థితి ఉంది. హిట్ 3 హవాలో రెట్రో కొట్టుకుపోయింది. ఇక తమిళంలో అయినా స్టడీగా వసూళ్లను సాధిస్తుందని అనుకుంటే.. చెప్పుకునే స్థాయిలో కూడా రావడం లేదనిపిస్తోంది. సూర్య రెట్రోకి తమిళంలో డే వన్ 17 కోట్లకు వచ్చాయని అన్నారు. మొత్తంగా చూసుకుంటే 45 కోట్ల ఓపెనింగ్స్ వచ్చాయని ప్రకటించారు. కానీ ఇంత వరకు మళ్లీ కలెక్షన్లకు సంబంధించిన అప్డేట్ ఇవ్వలేదు.

రెట్రో మూవీని అంతా డిజాస్టర్ అని చెప్పేస్తున్నారు. ఆల్రెడీ సోషల్ మీడియాలో అయితే రెట్రో ఓ డిజాస్టర్ అనే ట్రెండ్ నడిచేసింది. కార్తిక్ సుబ్బరాజ్‌కు ఇక అవకాశాలు ఇచ్చి కూడా వృథానే అని అంటున్నారు. ఎన్ని సార్లు ఛాన్స్ ఇచ్చినా కూడా తనని తాను ప్రూవ్ చేసుకోలేకపోతోన్నాడని, కమర్షియల్‌గా సక్సెస్ కాలేకపోతోన్నాడని చెబుతున్నారు. ఇక సూర్య అయితే తన పడిన కష్టానికి ఈ మధ్య సరైన ఫలితం రావడం లేదు.

ఓటీటీలో మాత్రం సూర్యకు కరోనా టైంలో మంచి క్రేజ్ ఏర్పడింది. జై భీం, ఆకాశం నీ హద్దురా అంటూ అందరినీ ఆకట్టుకున్నాడు. ఆ తరువాత థియేటర్లోకి తీసుకు వచ్చిన ప్రతీ చిత్రం డిజాస్టర్ అవుతూనే ఉంది. ఇప్పుడు ఈ రెట్రో సైతం బెడిసి కొట్టేసిందని చెప్పుకోవచ్చు. చివరగా కంగువా అంటూ కోలీవుడ్‌ను పెద్ద దెబ్బ కొట్టేశారు. ఆ సినిమా దారుణమైన ఫలితాన్ని మూటగట్టుకుంది. ఇక ఇప్పుడు రెట్రో అంటూ సూర్య మరోసారి అభిమానుల్ని నిరాశపర్చాడు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.